News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS
చంద్ర కాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 05 | సంచిక :111 | ఖమ్మం | సోమవారం, జూన్ 1, 2026 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad




ఆంధ్రప్రదేశ్ విపత్తు నిర్వహణ సంస్థ రాష్ట్ర ప్రజలకు తీవ్ర హెచ్చరికలు జారీ చేసింది. గురువారం రాష్ట్రవ్యాప్తంగా ఎండల తీవ్రత గరిష్ట స్థాయికి చేరనుంది. రాష్ట్రంలోని 119 మండలాల్లో తీవ్ర వడగాల్పులు, మరో 155 మండలాల్లో వడగాల్పులు వీచే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, పోలవరం, కాకినాడ, కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు ఏకంగా 45 నుంచి 46 డిగ్రీల వరకు నమోదయ్యే ప్రమాదం ఉంది. అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం, అనకాపల్లి, బాపట్ల, పల్నాడు, మార్కాపురం, నెల్లూరు, ప్రకాశం జిల్లాల్లో గరిష్టంగా 43 నుంచి 44 డిగ్రీల తీవ్రతతో ఎండలు మండిపోనున్నాయి. కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీ సత్యసాయి, వైఎస్ఆర్ కడప, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో 40 నుంచి 42 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదు కానున్నాయి. ఉత్తర తమిళనాడు పరిసర ప్రాంతాల్లో కొనసాగుతున్న ఉపరితల ఆవర్తనం, దక్షిణ తెలంగాణ వరకు విస్తరించిన ద్రోణి ప్రభావంతో రాష్ట్రంలో కొన్నిచోట్ల వాతావరణం చల్లబడనుంది. బాపట్ల, మార్కాపురం, ప్రకాశం, అనంతపురం, శ్రీసత్యసాయి, వైఎస్సార్ కడప, అన్నమయ్య, చిత్తూరు జిల్లాల్లో పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు.




## ఈ ఏడాది చివర్లో జీహెచ్ఎంసీ ఎన్నికలు

- సీఎంసీ, ఎంఎంసీలకు విడిగా ఆ తర్వాత!
- మూడు మున్సిపల్ కార్పొరేషన్లలో మొదటగా జీహెంచ్ఎంసీకే ఎన్నికలు
- బీసీ సర్వే రిపోర్టుల ఆధారంగా రిజర్వేషన్ల ఖరారు
- అనంతరం ఎన్నికల ప్రకటన
- ఊపందుకోనున్న ప్రక్రియ

హైదరాబాద్

రాజధాని మహా నగరం హైదరాబాద్ పరిధిలోని మూడు మున్సిపల్ కార్పొరేషన్లలో తొలుత జీహెచ్ఎంసీ (గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్)కే ఎన్నికలు జరగబోతున్నాయి. నవంబరులో ఎన్నికలు నిర్వహించాలని సంబంధిత అధికారులు ప్రాథమికంగా నిర్ణయించారు. సర్ పేరుతో జరగనున్న ఓటరు సవరణ కార్యక్రమం అక్టోబరు రెండో వారంతో ముగియనుంది. దీంతో ఆ ఓటరు జాబితా ఆధారంగా అదే నెలలో కొత్తగా ఏర్పడిన డివిజన్లకు పోలింగ్ సెంటర్లను నిర్ణయిస్తారు. కాంగ్రెస్ - మిగతా3లో

## విద్యారంగ అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యం

- దేశంలోనే అగ్రస్థానంలో తెలంగాణ విద్యా వ్యవస్థ ఉండాలనేదే మా లక్ష్యం
- విద్యే అభివృద్ధికి తొలి కొలబద్ద
- పేదరిక నిర్మూలనతో పాటు సమాజాన్ని జాగృతం చేసే శక్తి విద్యకే ఉందని
- ప్రజా ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి విద్యారంగ అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యం ఇస్తూ నిరంతరం కృషి చేస్తున్నాం
- విద్యాశాఖ బాధ్యతలను స్వయంగా తానే చేపట్టా



హైదరాబాద్

విద్యే అభివృద్ధికి తొలి కొలబద్ద అని, పేదరిక నిర్మూలనతో పాటు సమాజాన్ని జాగృతం చేసే శక్తి విద్యకే ఉందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి విద్యారంగ అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యం ఇస్తూ నిరంతరం కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. విద్యాశాఖ బాధ్యతలను స్వయంగా తానే చేపట్టానని తెలిపారు. గత రెండేళ్లలో విద్యారంగంలో పలు సంస్కరణలు అమలు చేసినట్లు వెల్లడించారు. తెలంగాణ మోడల్ స్కూళ్ల ఏర్పాటు, కొత్త ఉపాధ్యాయుల - మిగతా3లో



## తోటి దేశద్రోహ సోరోస్ ఏజెంట్లతో అసలు విషయాలు బయటపెట్టే సంభాషణ జరిపా

- సీబీఎస్ఈ వివాదంపై కాంగ్రెస్ ధ్వజం
- కేంద్రంలోని మోదీ సర్కార్‌పై తీవ్ర విమర్శలు
- మోదీ ప్రభుత్వాన్ని ప్రశ్నించినవారు సమాధానాలకు బదులుగా అవమానాలను ఎదుర్కొన్నారన్న హస్తం పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ

## సీడీఎస్‌గా బాధ్యతలు స్వీకరించిన జనరల్ ఎన్.ఎస్.రాజా సుబ్రమణి

- మే 30తో ముగిసిన జనరల్ అనిల్ చౌహాన్ పదవీకాలం
- ఆయన స్థానంలో సీడీఎస్‌గా ఆదివారం బాధ్యతలు స్వీకరించిన రాజా సుబ్రమణి
- సాయుధ బలగాల్లో స్వదేశీ ఆయుధాల అభివృద్ధిని వేగవంతం చేస్తామని వెల్లడి

## సర్‌పై అప్రమత్తంగా ఉండండి.. అర్హుల ఓట్లను కాపాడండి

- 2028లో బీఆర్ఎస్ గెలుపు తథ్యం.. కేటీఆర్ కీలక సూచనలు
- 18 ఏళ్లు నిండిన వారి పేర్లను విధిగా నమోదు చేయించాలి
- 2025 ఓటరు లిస్ట్ ప్రకారం మొత్తం 3.39 కోట్ల ఓట్లు ఉన్నాయి
- రాష్ట్రవ్యాప్తంగా మొత్తం పోలింగ్ బూతులు 35,985 ఉన్నాయి




హైదరాబాద్

ఓటు అనేది ప్రతి ఒక్కరి హక్కు అని కేటీఆర్ తెలిపారు. అంబేద్కర్ మనకు ఓటు హక్కు కల్పించారని పేర్కొన్నారు. సర్‌పై ప్రతిఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. 18 సంవత్సరాలు నిండిన వాళ్లందరూ ఓటు ఎన్‌రోల్‌మెంట్ చేసుకోవాలన్నారు. 2025 ఓటరు లిస్ట్ ప్రకారం మొత్తం 3.39 కోట్ల ఓట్లు ఉన్నాయని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం పోలింగ్ బూతులు 35,985 ఉన్నాయని చెప్పారు. కంటోన్మెంట్ నియోజకవర్గ బీఆర్ఎస్ విస్తృత స్థాయి సమావేశం ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమంలో కేటీఆర్ పాల్గొన్నారు. కంటోన్మెంట్ దివంగత ఎమ్మెల్యేలు సాయన్న, లాస్య - మిగతా3లో



## ఎండలున్నాయ్ జాగ్రత్త

- ఎక్కడికెళ్లినా నీళ్లు వెంట తీసుకెళ్లండి'.. ప్రజలకు మోదీ మరోసారి సూచనలు
- ప్రధాని మోదీ 'మనసులో మాట' 134వ ఎపిసోడ్
- ఇటీవల ఝార్ఖండ్‌లో అథ్లెటిక్స్ గురించి ప్రస్తావించిన మోదీ
- మన్‌కీ బాత్‌లో గుర్వీందర్, అనిమేష్‌తో మాట్లాడిన ప్రధాని
- ఆగ్నేయాసియా దేశాలతో వారి సంబంధాల గురించి కూడా సమాచారాన్ని అందిస్తాయి
- చోళ సామ్రాజ్యం గొప్ప చరిత్ర, సంస్కృతి మనందరికి గర్వకారణం
- అటువంటి అమూల్యమైన వారసత్వ సంపదను పరిరక్షించడానికి మా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోంది.

# సర్‌పై అప్రమత్తంగా ఉండండి.. అర్హుల ఓట్లను కాపాడండి..

-మొదటిపేజీ తరువాయి

నందిత చిత్రపటాలకు నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ.. సర్‌పై కార్యకర్తలు, పార్టీ శ్రేణులకు అవగాహన కల్పించారు. 1948-51 మధ్య అంబేద్కర్ నాయకత్వంలో రాజ్యాంగంపై కమిటీ వేశారని తెలిపారు. ఏ వర్గమైనా మనిషికి ఒక ఓటు హక్కు ఉండాలని నిర్ణయం తీసుకున్నారని పేర్కొన్నారు. 1951-52లో మొదటిసారి దేశంలో ఎన్నికలు జరిగాయని చెప్పారు.

జూన్ 25 నుంచి ప్రారంభమయ్యే సర్ గురించి అవగాహన కల్పించుకోవాలని బీఆర్ఎస్ శ్రేణులకు కేటీఆర్ సూచించారు. సర్ అంటే ఓటరు లిస్ట్‌ను జల్లెడ పట్టే కార్యక్రమమని వివరించారు. 18 ఏళ్లు నిండివారి ఓట్లు చేర్పించాలని బీఆర్ఎస్ కార్యకర్తలకు సూచించారు. ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి వెళ్లిన వారి ఓట్లు మార్పించడం, రెండు వేర్వేరు ప్రాంతాల్లో ఓట్లు ఉంటే ఒకటే నమోదు చేయించాలన్నారు. బూత్ లెవల్ ఆఫీసర్ 2002 ఓటరు లిస్ట్, ప్రస్తుత ఓటరు లిస్ట్‌ను పోల్చుకుంటారని తెలిపారు.

18 ఏళ్లు నిండిన వారి పేర్లను విధిగా నమోదు చేయించాలని సూచించారు. ఎవరైనా చనిపోతే వారి ఓటును తొలగించాల్సి ఉంటుందని తెలిపారు. ముసాయిదాలో అబ్జెక్షన్లను నమోదు చేసి, ఫైనల్ ఓటరు లిస్ట్‌ను ప్రకటిస్తారని పేర్కొన్నారు. అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికలకు ఒకటే ఓటరు లిస్ట్ ఉంటుందని అన్నారు. డిఫెన్స్ ల్యాండ్‌లో ఉన్న 35 వేల మందికి ఓటు కల్పించే బాధ్యత తీసుకోవాలని కంటోన్మెంట్ బీఆర్ఎస్ శ్రేణులకు కేటీఆర్ సూచించారు. అధికారులు వినకపోతే చీఫ్ ఎలక్షన్ కమిషనర్ వద్దకు వెళ్లి పోరాడుదామని అన్నారు. ఎన్నికలు ఇప్పుడు జరిగినా వాటికి సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. గులాబీ కండువా కప్పుకున్న సైనికులు ఎన్నికల నాటికి హైరానా పడకుండా చూసుకోవాలన్నారు.




ఓటరు లిస్ట్‌ను కరెక్టుగా జల్లెడ పడితే హైరానా పడాల్సిన అవసరం ఉండదని కేటీఆర్ తెలిపారు. జూన్ 25వ తేదీ నుంచి జూలై 24వ తేదీ వరకు ఇంటింటి వెరిఫికేషన్ జరుగుతుందని తెలిపారు. వారం తర్వాత డ్రాఫ్ట్ ఓటరు లిస్ట్ ప్రకటిస్తారని చెప్పారు. జూలై 31వ తేదీ నుంచి ఆగస్టు 30వ తేదీ వరకు అభ్యంతరాలు స్వీకరిస్తారని పేర్కొన్నారు. నెల రోజుల పాటు వచ్చిన అభ్యంతరాలను స్క్రూటినీ చేసి ఫైనల్ లిస్ట్‌ను ప్రకటిస్తారని చెప్పారు. 2026 అక్టోబర్ 1వ తేదీన ఫైనల్ లిస్ట్‌ను ప్రకటిస్తారని తెలిపారు. పోలింగ్ బూత్‌కు ఇద్దరి చొప్పున బూత్ లెవల్ ఏజెంట్లను ఏర్పాటు చేసుకున్నామని కేటీఆర్ తెలిపారు. బీఎల్‌వో వెంట ఇంటింటికీ వెళ్లి ఓట్లను పరిశీలించాలని సూచించారు. సరిగ్గా ఫామ్ నింపుతున్నారా లేదా పరిశీలించాలన్నారు. తప్పుడు ఓట్లను తొలగించాలని.. అర్హుల ఓట్లను నమోదు చేయించాలని సూచించారు. పశ్చిమ బెంగాల్‌లో ఎన్నికలకు ముందు 95 లక్షల ఓట్లు తొలగించారని తెలిపారు. బెంగాల్‌లో 25 లక్షల మంది కోర్టులో కొట్లాడుతున్నారని పేర్కొన్నారు. బిహార్‌లో 65లక్షల ఓట్లు తొలగించారని చెప్పారు. గెలుపు, ఓటములకు ఈ ఓట్లే కారణం కావచ్చు.. అందుకే జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు.

మైనార్టీల్లో ఓట్లు పోతాయేమోనన్న భయం ఉందని కేటీఆర్ అన్నారు. అర్హులైన మైనార్టీల ఒక్క ఓటు కూడా పోకుండా చూడాల్సిన బాధ్యత మనపై ఉందని తెలిపారు. రెండు వేర్వేరు ప్రాంతాల్లో ఏపీ, తెలంగాణలో రెండు వేర్వేరు ఓట్లు ఉండొచ్చని అన్నారు. డూప్లికేట్ ఓటర్ల లిస్ట్‌ను మీకు అప్పగిస్తాం.. వాటిని గుర్తుపెట్టుకోవాలని సూచించారు. జూబ్లీహిల్స్‌లో దొంగ ఓట్లు నమోదు చేయించుకోవడం వల్లనే ఓడిపోయామని తెలిపారు. మనిషికి ఒకే ఓటు ఉండేలా అప్రమత్తతగా ఉంటూ ఏజెంట్లు పనిచేయాలని సూచించారు. ప్రతి ఓటు విలువైనదే అని.. బూత్‌లోని ఓటు రక్షించుకోవడం బాధ్యత భావించాలన్నారు. కేసీఆర్ సీఎం కావాలనే బలమైన అంకితభావం ఉంటే.. గెలుపును ఎవరూ ఆపలేరని స్పష్టం చేశారు. ప్రతి బూత్ పరిధిలో అర్హులైన వారి ఓట్లు కాపాడుకోవాలని సూచించారు. 2028లో బీఆర్ఎస్ అధికారంలోకి రావడం తథ్యమని అన్నారు. నిఖార్సయిన కార్యకర్తలను కాపాడుకుంటూ ముందుకెళ్దామని అన్నారు.

# అరచేతిలో స్వర్గం, అక్కడకి వెళ్లి చూస్తే నరకం

తెలంగాణ నుంచి అనేక మంది ఉపాధి కోసం గల్ఫ్ దేశాలకు వెళ్తున్నారు. ఇందుకోసం రూ.లక్షలు అప్పుచేస్తున్నారు. నిరుద్యోగుల అవసరాన్ని ఆసరాగా చేసుకొని నకిలీ ఏజెంట్లు నిండా ముంచుతున్నారు. అరచేతిలో స్వర్గం చూపిస్తూ అందినకాడికి దోచుకుంటున్నారు. అనంతరం ఆయా దేశాలు చేరుకున్నాక ఉపాధి చూపించకుండా ముఖం చాటేస్తున్నారు.

**తిరిగి రావడానికి కష్టాలు**

నకిలీ ఏజెంట్ల చేతిలో మోసపోయి, వెనక్కి రాలేక అక్కడే చిన్నాచితక పనులు చేస్తూ నెట్టుకొస్తున్నారు. అక్కడ కూడా మోసాలకు బలవుతున్నారు. సరిగ్గా వేతనం అందక.. ఎవరికి చెప్పుకోవాలో తెలియక లబోదిబోమంటున్నారు. అక్కడ నుంచి బయటపడేందుకు అనేక కష్టాలను ఎదుర్కొంటున్నారు.

**ఒక్కో వ్యక్తి నుంచి రూ.1.10 లక్షలు వసూలు**

ఉమ్మడి నిజామాబాద్ జిల్లా నుంచి ఉపాధి కోసం సుమారుగా 1.80 లక్షల మంది వరకు గల్ఫ్ దేశాలకు వెళ్లారు. అక్కడ అనేక మంది భవన నిర్మాణ కార్మికులుగా, పశువుల కాపరులుగా, డ్రైవర్లుగా, కంప్యూటర్ ఆపరేటర్లుగా కొనసాగుతూ జీవనం సాగిస్తున్నారు. జిల్లాలోని మోపాల్? మండలానికి చెందిన ఓ ఏజెంటు ఒక్కో వ్యక్తి నుంచి రూ.1.10 లక్షలు వసూలు చేసి, వారిని ఒమన్? దేశానికి పంపుతున్నాడు. అయితే అక్కడికి చట్టరుకున్న తర్వాత కొన్ని నెలలే పని లభిస్తోంది. మిగిలిన రోజులు ఉపాధి దొరక్క అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఇదే విషయమై ఏజెంట్లను సంప్రదించేందుకు ప్రయత్నిస్తున్నా.. వారు మొహం చాటేస్తున్నారు.

**పట్టీపట్టనట్లు వ్యవహరిస్తున్న ఏజెంట్లు**

ఇలాంటి ఘటనలు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా నిత్యం ఏదో ఒక గ్రామంలో వెలుగుచూస్తునే ఉన్నాయి. కన్సల్టెన్సీ కంపెనీల ప్రతినిధులు, ఏజెంట్లు ఇక్కడి వారికి విదేశాలకు పంపించి ఆపై పట్టీపట్టనట్లు వ్యవహరిస్తున్నారు. అయితే అక్కడి సంస్థ ఉద్యోగం ఇవ్వడంలేదని, తక్కువ జీతం ఇస్తోందని, సరైన వసతి సౌకర్యాలు కల్పించడం లేదని ఏజెంట్లకు చెప్పినా వారు పట్టించుకోవడం లేదని గల్ఫ్? బాధితులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు.



**నిబంధనలు పట్టించుకోకుండా**

కేంద్ర విదేశీ వ్యవహారాల శాఖ ప్రొటెక్టర్ జనరల్ ఆఫ్ ఇమ్మిగ్రెంట్స్ వద్ద ఏజెంట్లు, కన్సల్టెన్సీ సంస్థలు తమ వివరాలను నమోదు చేసుకోవాలి. అయితే ఏజెంట్లు, కన్సల్టెన్సీ సంస్థలు మాత్రం ఈ నిబంధనలను గాలికొదిలేశాయి. ప్రభుత్వం నుంచి అనుమతులు ఉన్న ఏజెంట్లు నిజామాబాద్ జిల్లాలో కేవలం పది మంది వరకే ఉన్నారు. అయితే అనుమతులు లేని ఏజెంట్ల సంఖ్యే ఎక్కువగా ఉంది.

**131 మంది అరెస్ట్**

రాష్ట్రంలోని ఒక్కో జిల్లాలో 120 మంది వరకు నకిలీ ఏజెంట్లు ఉన్నారు. అయితే వీరంతా గల్ఫ్? దేశాలకు వెళ్లాలనుకునే వారి నుంచి రూ.లక్ష నుంచి రూ.1.50 లక్షల వసూలు చేస్తున్నారు. ఆ మొత్తాన్ని, ముంబయి, దిల్లీ నగరాల్లోని ఏజెంట్లకు ఇస్తారు. వారి ద్వారానే గల్ఫ్ దేశాలకు పంపిస్తారు. తర్వాత వారి నుంచి కమీషన్ పొందుతారు. నిజామాబాద్ జిల్లాలో గత రెండు సంవత్సరాల వ్యవధిలో ఇలాంటి నకిలీ ఏజెంట్లపై 40కి పైగా కేసులు నమోదయ్యాయి. 131 మందిని అరెస్ట్ చేశారు.

**ఫిర్యాదు చేస్తే చర్యలు**

విదేశాలకు పంపించే ఏజెంట్ల విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నిజామాబాద్? సీపీ సాయి చైతన్య పేర్కొన్నారు. మోసపోయిన వారు ఫిర్యాదు చేస్తే సంబంధిత ఏజెంట్లపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. గల్ఫ్ ఏజెంట్లుగా చెప్పుకొనే వారికి గదులు అద్దెకు ఇచ్చే యజమానులు పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ఏజెంటుగా అన్ని అనుమతులు ఉంటేనే గదులు అద్దెకు ఇవ్వాలని వెల్లడించారు.

# తెలంగాణలో జూన్ 3 వరకు ఎండలే - ఈసారి 20 నుంచి 30 శాతం లోటు వర్షపాతం

తెలంగాణలో జూన్ మూడో తేదీ వరకు ఎండల తీవ్రత కొనసాగుతుందని వాతావరణ శాఖ శనివారం వెల్లడించింది. గరిష్ఠ ఉష్ణోగ్రతలు 41 నుంచి 44 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదవుతాయని స్పష్టం చేసింది. పలు జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలను కూడా జారీ చేసింది. 31వ తేదీన 28 జిల్లాలు, జూన్ ఒకటిన 11 జిల్లాలు, 2వ తేదీన 12, మూడో తేదీన 17 జిల్లాల్లో ఉష్ణోగ్రతలు అధికంగా నమోదయ్యే అవకాశాలు ఉన్నాయని సూచించింది. శనివారం తెలంగాణలో అత్యధికంగా మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మండలంలో 45.4 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదయింది. పెద్దపల్లి జిల్లా అంతర్గాం 45.3, నిర్మల్ జిల్లా మామడ 45.2, ములుగు జిల్లా మంగపేట 45.2, కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి) మండలంలో 45 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదయింది. అత్యవసర సమయాల్లో తప్ప బయటకు వెళ్లొద్దని అధికారులు పేర్కొంటున్నారు. తాగు నీటి కొరత ఏర్పడే అవకాశం ఉన్నందున ప్రత్యామ్నాయ మార్గాలు చూసుకోవాలని తెలిపారు. కేరళకు మరో ఐదు రోజుల్లో నైరుతి : శనివారం నాటికి అరేబియా మహా సముద్రంతో పాటు లక్షద్వీప్, ఆగ్నేయ, నైరుతి బంగాళాఖాతం ప్రాంతాల్లో నైరుతి రుతుపవనాలు పూర్తిగా విస్తరించాయి. మరో ఐదు రోజుల్లో కేరళ, తమిళనాడు రాష్ట్రాల్లోని కొన్ని ప్రాంతాలను తాకడానికి పరిస్థితులు అనువుగా ఉన్నాయని వాతావరణ విభాగం వెల్లడించింది. ఈసారి తెలంగాణలో వర్షపాతం కొంత లోటుగా ఉంటుందని వాతావరణ అధికారులు చెబుతున్నారు. ఉత్తర, దక్షిణ తెలంగాణల్లో 20 నుంచి 30 శాతం లోటు ఉంటుందని, మధ్య తెలంగాణలో మాత్రం సాధారణంగా ఉండే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. వడదెబ్బతో 13 మంది మృతి : ఎండల తీవ్రత కారణంగా రాష్ట్రవ్యాప్తంగా శనివారం వివిధ ప్రాంతాల్లో వడ దెబ్బకు గురై 13 మంది మృతి చెందారు. అత్యధికంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఐదుగురు, కరీంనగర్‌లో ముగ్గురు, నల్గొండలో ముగ్గురు, నిజామాబాద్‌లో ఒకరు ప్రాణాలు కోల్పోయారు. సిద్దిపేటలో ఒకరు మృతి చెందారు. రైతులకు ముందస్తు సమాచారం : తెలంగాణలో రైతులకు వాతావరణ పరిస్థితులపై ముందస్తు సమాచారం అందించే కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టింది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), డిజిటల్ సాంకేతికత, డేటాల అనుసంధానంతో సాటిలైట్ ఆధారిత వాతావరణ అంచనాలతో రూపొందించిన సమాచారాన్ని 17 జిల్లాల్లోని రైతులకు సెల్‌ఫోన్ల ద్వారా అందించే కార్యక్రమాన్ని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సచివాలయంలో ప్రారంభించారు. తొలి వాతావరణ సూచనను వాట్సాప్ ద్వారా తెలంగాణ రైతాంగానికి పంపించారు. వాతావరణం సలహా పేరిట : తెలంగాణ వాతావరణ సలహా కార్యక్రమం పేరుతో వ్యవసాయశాఖ దీనిని ప్రతిష్టాత్మకంగా రూపొందించింది. దీని అమలుకు డెవలప్‌మెంట్ ఇన్నోవేషన్ ల్యాబ్ (డీఐఎల్), ఇండియా ఎవిడెన్స్ యాక్షన్ సంస్థలతో ఎంఓయూ కూడా కుదుర్చుకుంది. వాతావరణశాఖ సహకారంతో ఆదిలాబాద్, కరీంనగర్, ఖమ్మం, కుమురంభీం, మహబూబాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, హనుమకొండ, జగిత్యాల, జయశంకర్, మంచిర్యాల, ములుగు, నిర్మల్, నిజామాబాద్, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల, సిద్దిపేట, వరంగల్ జిల్లాల్లోని దాదాపు 304 మండలాలకు చెందిన 15 లక్షల మంది రైతులకు వాట్సప్ ద్వారా సమాచారాన్ని వేగంగా చేరవేస్తారు.

## విద్యారంగ అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యం

-మొదటిపేజీ తరువాయి

నియామకాలు, డిజిటల్ విద్యకు ప్రోత్సాహం, ప్రభుత్వ పాఠశాలలకు ఉచిత విద్యుత్, మౌలిక సదుపాయాల కల్పన, డ్రాపౌట్ల నియంత్రణ వంటి అంశాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని చెప్పుకొచ్చారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా సీఎం రేవంత్‌రెడ్డి పోస్టు పెట్టారు.

**రెండేళ్ల కృషికి నిదర్శనం..**

పాఠశాల విద్యలో తెలంగాణ రాష్ట్ర పనితీరు గణనీయంగా మెరుగుపడిందని కేంద్ర విద్యాశాఖ విడుదల చేసిన 'ఫెర్ఫార్మెన్స్ గ్రేడింగ్ ఇండెక్స్ 'లో పేర్కొనడం తమ ప్రభుత్వ రెండేళ్ల కృషికి నిదర్శనమని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. గత పదేళ్లలో విద్యారంగం ఎదుర్కొన్న సవాళ్లను అధిగమించి, విద్యా వికాస పునర్నిర్మాణానికి తమ ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని సీఎం తెలిపారు. అయితే తాజా ఫలితాలతో సంతృప్తి చెందకుండా మరింత మెరుగైన ఫలితాల కోసం ముందుకు సాగుతామని స్పష్టం చేశారు. భవిష్యత్తులో నిర్మాణంలో ఉన్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు పూర్తయిన తర్వాత తెలంగాణ విద్యా వ్యవస్థ దేశంలోనే అగ్రస్థానంలో నిలుస్తుందనే విశ్వాసం తమకు ఉందని చెప్పుకొచ్చారు. ఈ లక్ష్య సాధనకు కేంద్ర నివేదికలో వచ్చిన తాజా ఫలితాలు మరింత ప్రేరణనిచ్చాయని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

## ఈ ఏడాది చివర్లో జీహెచ్ఎంసీ ఎన్నికలు

-మొదటిపేజీ తరువాయి

ప్రభుత్వం చేపట్టిన బీసీ కులగణన సర్వే రిపోర్టుల ఆధారంగా డివిజన్ల రిజర్వేషన్లు ఖరారు చేస్తారు. ఆ రెండు ప్రక్రియలు పూర్తవగానే నవంబరులో ఎన్నికల ప్రకటన జారీ అవుతుందని ఉన్నతాధికారులు అంచనా వేస్తున్నారు.

**తొలుత ఒక్కదానికే ఎందుకంటే?**

మూడు మున్సిపల్ కార్పొరేషన్లలో మొదట జీహెచ్ఎంసీకి మాత్రమే ఎన్నికలు నిర్వహించడానికి రెండు కారణాలున్నట్లు నిపుణులు తమ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ఔటర్ రింగ్? రోడ్డు పరిధిలోని 27 మున్సిపాలిటీలు, కార్పొరేషన్లను జీహెచ్ఎంసీలో విలీనం చేసి మూడు కార్పొరేషన్లుగా ఫిబ్రవరిలో పునర్విభజించింది. ఫిబ్రవరి 10, 2026న జీహెచ్ఎంసీ పాలక మండలి గడువు పూర్తవగా ఫిబ్రవరి 11, 2026న జీహెచ్ఎంసీ పునర్విభజనలో భాగంగా కొత్తగా ఎంఎంసీ (మల్కాజ్?గిరి మున్సిపల్ కార్పొరేషన్), సీఎంసీ (సైబరాబాద్? మున్సిపల్ కార్పొరేషన్) ఏర్పాటయ్యాయి. మూడు కార్పొరేషన్లకూ జీహెచ్ఎంసీ చట్టమే వర్తిస్తుంది. ఆ చట్టం ప్రకారం మున్సిపల్ కార్పొరేషన్ పాలకమండలి గడువు పూర్తయిన ఆరు నెలల్లో ఎన్నికలు నిర్వహించాల్సి ఉంటుంది.

**150 డివిజన్లలో ఓ పార్టీ పైచేయి**

ఈ నిబంధన గతంలో ఎన్నికలు జరిగిన ఒక్క జీహెచ్ఎంసీకి మాత్రమే వర్తిస్తుంది. పునర్విభజనతో బాహ్య వలయ రహదారి పరిధిలో స్థానిక సంస్థల రాజకీయ ముఖచిత్రం పూర్తిగా మారిపోయింది. దాదాపు 28 అసెంబ్లీ నియోజకవర్గాలున్న మూడు కార్పొరేషన్ల పరిధిలో ఏ కార్పొరేషన్‌ను ఏ పార్టీ కైవసం చేసుకుంటుందనే అంచనాలపై రాజకీయ వర్గాల్లో తీవ్రమైన ఆందోళన నెలకొంది. అసెంబ్లీ ఎన్నికల ఫలితాల ప్రకారం జీహెచ్ఎంసీలోని 150 డివిజన్లలో 60 నుంచి 70 స్థానాలు ఓ ప్రముఖ పార్టీకి దక్కే అవకాశం ఉంది. మిగిలిన స్థానాల్లో పూర్తిగా త్రిముఖ పోటీ ఉంటుందని అంచనాకు వస్తున్నారు. ప్రజాభిప్రాయాన్ని విశ్లేషించుకుని సీఎంసీ, ఎంఎంసీలకు ఎన్నికల నిర్వహించాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు సమాచారం.

**శివారులో గందరగోళం**

పాత జీహెచ్ఎంసీలోని కొంత భాగం మల్కాజిగిరి, సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్లకు బదలాయింపు అయింది. శంషాబాద్ నుంచి ఆదిభట్ల వరకు ఉన్న పలు స్థానిక సంస్థలు గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్? కార్పొరేషన్?లో కలిశాయి. దాంతో గ్రేటర్ ఎన్నికల్లో ఆయా స్థానిక సంస్థల పరిధిలోని డివిజన్లలో ప్రజల తీర్పు ఎలా ఉంటుందనే విషయమై ఉత్కంఠ నెలకొంది. జీహెచ్ఎంసీ వన్ టైమ్ సెటిల్?మెంట్ పథకం కింద ఆస్తి పన్ను వడ్డీపై 90 శాతం డిస్కౌంట్‌ను కల్పిస్తోంది. హైదరాబాద్, మల్కాజ్?గిరి, సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్లు క్యూం పరిధిలోకి వస్తాయి. ఈ ప్రాంతాల్లో రూ.2300 కోట్ల ట్యాక్స్? వసూలైనట్లు మున్సిపల్ శాఖ గతంలోనే ప్రకటించింది.

**అత్యధికంగా సైబరాబాద్ నుంచే**

జీహెచ్ఎంసీ పరిధిలో 11 లక్షల 45 వేల 321 నిర్మాణాలు ఉండగా వాటి పరిధిలో రూ.863 కోట్ల ప్రాపర్టీ ట్యాక్స్ వసూలైంది. అలాగే సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 9 లక్షల 43 వేల 432 భవనాలుండగా రూ. 916 కోట్లు ఆదాయం సమకూరింది. మల్కాజ్?గిరి కార్పొరేషన్?లో 7 లక్షల 91 వేల 507 నిర్మాణాలకు రూ. 502 కోట్ల ఆస్తి పన్ను వసూలైనట్లు బల్దియా తెలిపింది.

## ఆ భూమిలోని నిర్మాణాలను పునరుద్ధరించండి

హైడ్రాకు హైకోర్టు ఆదేశం

హైడ్రాపై ఆగ్రహించిన హైకోర్టు

**కూకట్‌పల్లిలోని ఎన్వీఎన్ కన్‌స్ట్రక్షన్‌కు ఊరట**

**సెక్యూరిటీ రూమ్, ఫెన్సింగ్, ప్రవేశద్వారం తిరిగి నిర్మించాలని ఆదేశం**

**24 గంటల్లో చర్యలు చేపట్టాలన్న హైకోర్టు**




హైదరాబాద్ కూకట్‌పల్లి పరిధిలో ఉన్న ఎన్వీఎన్ కన్‌స్ట్రక్షన్‌కు చెందిన స్థలంలో హైడ్రా చర్యలపై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇదే స్థలానికి సంబంధించి వివిధ ఉత్తర్వులున్నప్పటికీ, వాటిని పట్టించుకోకుండా రాత్రికి రాత్రి కూల్చివేతలు చేపట్టడాన్ని తప్పుబట్టింది. హైడ్రాకు ఇలాంటి చర్యలు కొత్త కాదని, కూల్చివేయడం, ఆ తర్వాత కంచె వేసి బోర్డు పెట్టడం, చర్యను సమర్థించుకోవడం, కోర్టు ఉత్తర్వులను అమలు చేయకుండా తప్పించుకోవడానికి ప్రయత్నించడం హైడ్రాకు మాములైపోయిందని హైకోర్టు ఘాటుగా వ్యాఖ్యానించింది. పిటిషనర్లు సమర్పించిన ఫొటోలు, ఇతర ఆధారాలను పరిశీలిస్తే హైడ్రా నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించినట్లు అర్థమవుతోందని, నిబంధనలకు వ్యతిరేకంగా హైడ్రా ప్రయోజనాలు పొందాలనుకుంటే మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసే అధికారం కోర్టుకు ఉందని పేర్కొంది. కూకట్‌పల్లిలోని సర్వే నెంబర్ 1003 నుంచి 1006 వరకు ఉన్న 13.17 ఎకరాల భూమిలో ఈ నెల 25కు ముందు ఎలా ఉందో అలా పునరుద్ధరించాలంటూ పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి, కలెక్టర్?ను హైకోర్టు ఆదేశించింది. ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా తమ భూమిలోకి వచ్చి ఫెన్సింగ్ కూల్చివేయడాన్ని సవాల్ చేస్తూ ఎన్వీఎన్ కన్?స్ట్రక్షన్? హైకోర్టులో కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలు చేసింది. సెక్యూరిటీ గదులు, ప్రవేశ ద్వారాలను కూల్చివేయడంతో పాటు విద్యుత్ సరఫరా నిలిపేశారంటూ పిటిషనర్ తరపు న్యాయవాది హైకోర్టుకు తెలిపారు. ఇదే భూమి విషయంలో గతంలో హైకోర్టులో నమోదైన పిటిషన్ల విచారణలో భాగంగా కుంట, శిఖం భూమి అనడానికి ఎలాంటి ఆధారాలు లేవని నీటి పారుదల శాఖ, రెవెన్యూ శాఖాధికారులు అఫిడవిట్ దాఖలు చేశారని వాదించారు. 2008లోనే రూ.9 కోట్లకు పైగా చెల్లించడంతో అప్పటి ప్రభుత్వం భూమిని తమకు కేటాయిస్తూ జీవో విడుదల చేసిందన్నారు. హైడ్రా మాత్రం వీటన్నింటినీ పరిగణనలోకి తీసుకోకుండా కూల్చివేతలు చేపట్టిందని వాదించారు. ఖానామెట్ పరిధిలోకి ఉన్న భూమిని తప్పుడు సర్వే నెంబర్లతో ఆక్రమించుకున్నారని ప్రభుత్వ తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు. ఇరువైపులా వాదనలు విన్న హైకోర్టు 24 గంటల్లోపు భూమిని యథావిధిగా ఉంచి, హైడ్రా ఏర్పాటు చేసిన బోర్డులు తొలగించాలని ఆదేశించింది. ఒకవేళ హైడ్రా చేయకపోతే పిటిషనరే పనులు చేయించుకొని ఆ డబ్బులను హైడ్రా అధికారుల సొంత ఖాతా నుంచి తీసుకోవాలని ఆదేశించింది. తదుపరి విచారణను వచ్చే నెల 4వ తేదీకి వాయిదా వేసింది.

## వరి కొయ్యలకు నిప్పు పెడితే జరిమానా తప్పదు: కలెక్టర్

- పంట వ్యర్థాల దహనంతో నేల సారం, పర్యావరణానికి నష్టం
- జిల్లా కలెక్టర్ తేజస్ నందన్ లాల్ పవర్



**సూర్యాపేట జిల్లా సికే న్యూస్ ప్రతినిధి సందీప్ నాయక్ గుగులోతు** రైతులు వరి కొయ్యకాలు, ఇతర పంట అవశేషాలను బహిరంగంగా కాల్చవద్దని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు. పంట వ్యర్థాలను తగులబెట్టడం వల్ల నేలలోని ఉపయోగకరమైన సూక్ష్మజీవులు నశించి భూమి సారవంతత తగ్గిపోతుందని తెలిపారు. మల్చర్, రోటావేటర్ వంటి వ్యవసాయ యంత్రాల సహాయంతో పంట అవశేషాలను భూమిలో కలపడం ద్వారా సేంద్రియ కార్బన్ శాతం పెరిగి నేల ఆరోగ్యం మెరుగుపడుతుందని వివరించారు. దీంతో రసాయన ఎరువుల వినియోగం తగ్గడంతో పాటు దిగుబడులు కూడా పెరిగే అవకాశం ఉందన్నారు. పంట వ్యర్థాల దహనం వల్ల వాయు కాలుష్యం పెరగడంతో పాటు అగ్ని ప్రమాదాలు, ఆస్తి నష్టం, ప్రాణనష్టం సంభవించే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పంట అవశేషాలను కాల్చిన రైతులపై జరిమానాలు విధించడంతో పాటు చట్టపరమైన చర్యలు కూడా తీసుకునే అవకాశం ఉందని స్పష్టం చేశారు. రైతులు పర్యావరణ పరిరక్షణతో పాటు భూసారాన్ని కాపాడే విధంగా శాస్త్రీయ పద్ధతులను అనుసరించాలని కలెక్టర్ సూచించారు.

## పొగాకు వ్యసనాన్ని అడ్డుకోవాలి:

- జిల్లాడి ఎం హెచ్ ఓ డాక్టర్ పెండెం వెంకటరమణ



**సూర్యాపేట జిల్లా సీకే న్యూస్ ప్రతినిధి సందీప్ నాయక్ గుగులోతు**
ఆకర్షణల ముసుగును తొలగించి.. పొగాకు వ్యసనాన్ని అడ్డుకుందాం అనే నినాదంతో సూర్యాపేట పట్టణలోని అంబే ద్కర్ నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జరిగి న అవగాహన కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ పెండెం వెంకట రమణ ముఖ్య అతిథిగా హాజరై మాట్లా డారు.పొగాకు ఉత్పత్తుల వినియో గం వల్ల కలిగే ప్రాణాంతక వ్యాధు ల పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. రంగురంగుల ప్యాకేజింగ్, సువాసనలతో కూడిన ఫ్లేవర్డ్ సిగరెట్లు, ఇ-సిగరెట్ల వంటి ఆధునిక రూపాలతో యువత, పిల్లలు ఆకర్షితులై వ్యసనానికి బానిసలవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.సిగరెట్లు, బీడీలు, గుట్కా, ఖైనీ, జర్దా వంటి పొగాకు ఉత్పత్తులను నమలడం లేదా ధూమపానం చేయడం వల్ల నోటి క్యాన్సర్, ఊపిరితిత్తుల క్యాన్సర్, గుండెపోటు, పక్షవాతం, తీవ్రమైన శ్వాసకోశ వ్యాధులు వస్తాయని తెలిపారు. ముఖ్యంగా పాసివ్ స్మోకింగ్ వల్ల గర్భిణులు, చిన్న పిల్లలు తీవ్ర ఆరోగ్య సమస్యల బారిన పడుతున్నారని వివరించా రు.విద్యాసంస్థల పరిసర ప్రాంతాల్లో పొగాకు ఉత్పత్తుల విక్రయాలపై కఠిన నిబంధనలు అమల్లో ఉన్నాయని, బహిరంగ ప్రదేశాల్లో ధూమపానం చేయడం చట్టరీత్యా నేరమని హెచ్చరిం చారు. పొగాకు వ్యసనం నుండి బయటపడాలనుకునే వారి కోసం ప్రభుత్వ ఆసుపత్రుల్లోని 'టొబాకో సెసేషన్ సెంటర్స్' ద్వారా ఉచిత కౌన్సెలింగ్, మందులు అందిస్తున్నా మని వెల్లడించారు.ఈ కార్యక్రమం లో జిల్లా డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డా. గాజుల చంద్ర శేఖర్, టిబి యూనిట్ ఆఫీసర్ డా. పి. వెంకట పాపిరెడ్డి, పిహెచ్‌సి వైద్యాధికారి డా. అమూల్య, డిప్యూటీ డెమో వి. సంజీవ్ రెడ్డి, సిహెచ్‌ఓ శ్రీనివాస రాజు, వైద్య సిబ్బంది,ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ కాలనీలో విద్యుత్ సమస్య తొలగింపు

- గ్రామ సర్పంచ్ బొల్లేపల్లి రామనాథం గౌడ్



**సికే న్యూస్ ప్రతినిధి సందీప్ నాయక్ గుగులోతు** గరిడేపల్లి మండల పరిధిలో ఉన్న కీతవారిగూడెం గ్రామంలో ఎస్సీ కాలనీలో గత రెండు రోజుల నుండి వస్తున్న గాలి దుమ్ము అకాల వర్షం కారణంగా అందాకారంగా ఉండటం వలన గ్రామ సర్పంచ్ బొల్లేపల్లి రామనాథ మరియు ,ఉప సర్పంచ్ చితులూరి వీరస్వామి ఎస్సీ కాలనీలో ప్రత్యేక చొరవ తీసుకొని ప్రతి స్తంభానికి స్ట్రీట్ లైట్ ఇవ్వటం జరిగింది .దీని ద్వారా ఎస్సీ కాలనీలో వెన్నెల మడుగుల వలె క్రాంతివంతమైన వాతావరణం కనిపించేలాగా చేసిన సర్పంచ్ మరియుఉప సర్పంచ్ కి ఎస్సీ కాలనీ ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసినారు ఇట్టి కార్యక్రమంలో మలిదశ ఉద్యమకారుడు హుజూర్నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ పిడమర్తి అంజి ,మూడో వార్డు నెంబర్ బండారు అంజయ్య, బండారు రమేష్, వెంకట్ నర్సమ్మ మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది ఎల్లావల రాములు, బండారు నరసయ్య, ఇంద్రపల్లి రాంప్రసాద్ నర్సింగ్ వీరాంజి ,దాసరి తిరపయ్య ,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి అధికారులు సకాలంలో హాజరు కావాలి.

**జిల్లా కలెక్టర్ అంకిత్.**




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, మే 31,**సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు సకాలంలో హాజరుకావాలని జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు. ప్రజలు తమ తమ సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వక ఫిర్యాదులను సమర్పించాలని సూచించారు.

ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి కార్యక్రమం ప్రారంభమవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. సంబంధిత శాఖాధికారులు ప్రజల నుండి అందిన ఫిర్యాదులను వెంటనే స్వీకరించి, తగిన చర్యలు తీసుకునేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

అదేవిధంగా జిల్లా ప్రజల సౌకర్యార్థం సబ్ కలెక్టర్ భద్రాచలం కార్యాలయంలో, మరియు ఆర్డీవో కార్యాలయం కొత్తగూడెంలో ప్రజావాణి నిర్వహించబడుతుందని, ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు.

## హుజూర్నగర్ ను అన్ని రంగాలుగా నా హయాంలో అభివృద్ధి చేశా



**హుజూర్నగర్ మాజీ ఎమ్మెల్యే, బీజేపీ పార్టీ చీ=× విభాగం స్టేట్ కన్వీనర్ శానంపూడి సైది రెడ్డి**

**సూర్యాపేట జిల్లా సికే న్యూస్ ప్రతినిధి సందీప్ నాయక్ గుగులోతు** హుజూర్ నగర్ అభివృద్ధికి అందరితో కలసి పని చేశాం
ఇప్పుడు మిమ్ములను కలవడం చాలా సంతోషంగా ఉంది
రానున్న రోజుల్లో ఇక్కడ బీజేపీ అధికారంలోకి రావడంఖాయంఎలాంటి అవినీతి మచ్చ లేకుండా పనిచేసేది బీజేపీ పార్టీ మాత్రమే
ప్రతి ఒక్కరూ బీజేపీ ని కోరుకుంటున్నారుదేశంలో రాష్ట్రాల్లో జాతీయ వాదం రావాలి.
కాంగ్రెస్ పార్టీ అధికారం కోసం చేసిన ఆరు గ్యారెంటీలతో పాటు చెప్పేవి అన్ని అబద్ధాలే.
గతంలో అందరూ అధికారుల సమక్షంలో విలేకరులకు ఒక ఎశ్రీఖ గా ఉన్న నేను ఇండ్ల పట్టాలిస్తే వాటికి అనుమతులు లేవు అంటున్నారు.
గతంలో నా హయాంలో చేసిన అభివృద్ధి పనులు తప్ప ఇక్కడ ఇప్పటివరకు ఏ అభివృద్ధి జరగలేదువ్యవసాయ కళాశాల కోసం రైతుల నోట్లో మట్టి కొట్టారు.
ఇక్కడ అడిగిన, ప్రశ్నించిన వారు జైళ్ల పాలు అవుతున్నారు.
ఇక్కడే స్కిప్పర్ల మీద తిరిగి పని చేసింది నేను పేర్లేమో వాళ్ళవి.
హుజూర్ నగర్ లో ఏ రోడ్డు చూసిన అవి వేసింది మనమే.
రింగు రోడ్డుతో పాటు అన్ని గ్రామాల్లో ఏ౩ రోడ్లను వేసింది నా హయాంలోనే.
ఇక్కడి నుండి హైదరాబాద్ కు కారు మీద వెళ్లొచ్చు కానీ నేడు ఇక్కడ ఉన్న మంత్రి హెలికాప్టర్ లో చెక్కర్లు కొడుతున్నారు.
మట్టి మాఫియా రాజ్యమేలుతుంది అలాగే ఇతర పార్టీలకు చెందిన వారిని బెదిరింపు చర్యలకు పాల్పడి జైళ్ల పాలు చేస్తున్నారు.
ఇక్కడ పుట్టి ఇక్కడ సేవ చేయాలనుకునే చీ=× లను వేధించి జైళ్ల పాలు చేస్తామని బెదిరించిన ఘటనలు వాస్తవం కాదా.
ఆత్మ గౌరవంతో తెచ్చుకున్న తెలంగాణలో అంతే స్థాయిలో ఇక్కడ నాయకులు ఉండాలి.
గ్రామ పంచాయితీ సర్పంచుల కు ఏడుపు తప్ప మిగిలింది ఏమీ లేదు.
ఇక్కడ పుట్టి ఇక్కడ పెరిగిన వాడిని రాజకీయం కోసం కాదు ఇక్కడికి వచ్చింది అభివృద్ధి కోసం మాత్రమే.
రైతులను,నిరుద్యోగులనే కాదు రిటైర్ అయిన ఉద్యోగులను కూడా మోసం చేస్తూ అరాచకం చేస్తుంది కాంగ్రెస్ పార్టీ.
ఇక్కడ రేపు గెలిచేది బీజేపీ పార్టీనే ప్రతి ఒక్కరూ ఆత్మ గౌరవం కోసం కలసి పని చేయండి.
ఇక్కడ డ్రగ్స్ దందా ప్రతి పల్లెటూరు వరకు వెళ్ళింది నిన్న కృష్ణాపురం గ్రామంలో జరిగిన ఘర్షణలో పదిహేను సంవత్సరాల పిల్లలు గంజాయి మత్తులో చేసినవే.
హుజూర్ నగర్ మొత్తం గంజాయి మయం అయ్యింది.
గతంలో డబుల్ బెడ్రూం ఇళ్ల కోసం డబ్బులు శాంక్షన్ చేసింది మనమే అదే స్త్రశీ తో పనులు చేస్తున్నారు.
పేదలకోసం ఇస్తామని చెపుతున్న సింగిల్ బెడ్రూం ఇండ్లు గత మూడు సంవత్సరాలుగా వాయిదా పడుతుంది.
మినీ ట్యాంక్ బండ్ ను ఆపివేశారు,ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణాన్ని ఆపివేశారు.
ఈఎస్ఐ హాస్పిటల్ , బ్లడ్ బ్యాంక్, ఈసీజీసెంటర్ తెచ్చింది మనమే.
రానున్న రోజుల్లో పూర్తి స్థాయిలో నియోజకవర్గ అభివృద్ధికి పని చేస్తాము,ఇక్కడే ఉండి బీజేపీ పార్టీ బలోపేతానికి కృషి చేస్తాము దీనికి ప్రతి ఒక్కరి సహకారం కావాలి.





**మే (31) సి కె న్యూస్ అబ్దుల్లా ఉస్మాన్ నారాయణఖేడ్**

**జిల్లా సంగారెడ్డి** నిన్న విడుదలైన 2025 అగ్నివీర్ ఫలితాలలో మనూర్ మండలంలోని రాయిపల్లి గ్రామంలో గల భవిష్య భారత్ సంస్థ వారి యువ శిక్షణ కేంద్రం ెజ) లో శిక్షణ పొందిన 22 మంది అభ్యర్థులు ఆర్మీ సైనికులుగా ఎంపికయ్యారు అని భవిష్య భారత్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ జహంగీర్, ట్రైనర్ అసద్ తెలిపారు. ెజ కేంద్రంలో 2 నెలలపాటు తరగతులు మరియు వ్యాయామం చేయిస్తూ వారిని సెలెక్షన్ ర్యాలీలో ఎంపిక అయ్యేవిధంగా ఉచిత శిక్షణ ఇస్తున్నట్టు తెలిపారు.

## మహమ్మద్ జావిద్ గారి ఆకాల మరణం మన అందరికీ తీరని లోటు....

- మహమ్మద్ జావిద్ గారి సంతాప సభలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు...



**సి కె న్యూస్ ప్రతినిది:**ఖమ్మం నగరంలోని రెడ్ హిల్స్ నందు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన ఖమ్మం నగర కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు మహమ్మద్ జావిద్ సంతాప సభలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు పాల్గొని, వారి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు..
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నా ప్రియ మిత్రుడు మహమ్మద్ జావిద్ గారి ఆకాల మరణం మన అందరికీ తీరని లోటని పేర్కొన్నారు..
కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేనప్పుడు అనేక కష్టనష్టాలను భరిస్తూ,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటు, పార్టీకి అభివృద్ధికి కృషి చేసిన వ్యక్తి మన మధ్యలో లేకపోవడం చాలా బాధాకరమని అన్నారు..
సామాన్య కుటుంబంలో జన్మించి యన్.యస్.యు.ఐ,యూత్ కాంగ్రెస్,సేవాదళ్,ఖమ్మం టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా పని చేసి,కాంగ్రెస్ పార్టీకి సేవలందించిన జావిద్ మన మధ్యలో లేకపోవడం చాలా బాధాకరమన్నారు..
కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత మంచి రోజులు వచ్చాయని అనుకున్న తరుణంలో మన మధ్య లేకపోవడం చాలా బాధాకరమని భావిస్తూ,వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేలలా అండగా ఉంటుందని అన్నారు..
వారి ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటూ,వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు...
ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, డిసిసి అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, ముస్తఫా,మూడుమూంతల గంగారాజు,కేతినేని వేణు తదితరులు పాల్గొన్నారు..

# లంబాడీల ఆత్మగౌరవాన్ని కించపరచడానికే తలపెట్టిన తుడుం దెబ్బ మీటింగ్ ను అడ్డుకుంటాం

- గిరిజన జిల్లాలలో మైపతి అరుణ్ కుమార్ ఆటలు సాగనివ్వము
- ఆదివాసి మిత్రులారా మైపతి అరుణ్ కుమార్ అసలైన గిరిజన ఆదివాసి వ్యక్తి కాదు. అతని మాటల మాయలో పడవద్దు
- ఉద్యోగాల ఆశ చూపి లంబాడి నిరుద్యోగుల నుండి లక్షల రూపాయలు వసూలు చేసిన చరిత్ర సిద్ధబోయిన లక్ష్మీనారాయణది
- జాగో లంబాడి మిత్రులారా
- జూన్ 3న జరిగే పరిణామాలకు మంత్రి సీతక్క మరియు ప్రభుత్వమే బాధ్యత వహించాలి.
- బోడ రమేష్ నాయక్
- లంబాడి హక్కుల పోరాట సమితి



**సి కె న్యూస్ ప్రతినిది:** మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఎమ్మార్వో సెంటర్లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షుడు బోడ రమేష్ నాయక్ మాట్లాడుతూ కుల సంఘాల ఏర్పాటుకు ఆద్యుడు మారోజు వీరన్న ఆధ్వర్యంలో ఏర్పడ్డ ఆదివాసి, గిరిజన సంఘాలైతే ఏమి తుడుం దెబ్బ, లంబాడి హక్కుల పోరాట సమితి వంటి సంఘాల నిరంతర పోరాట ఫలితంగా మావో నాటే మావో రాజ్, మా తండాలలో మా రాజ్యం అనే నినాదంతో ఈరోజు గూడాలను, తండాలను గ్రామపంచాయతీలుగా సాధించుకున్నాము. అదేవిధంగా మేము ఎంతమందిమో మాకు అంత వాటా అనే నినాదంతో పోరాటం చేసి తెలంగాణ రాష్ట్రంలో 10% రిజర్వేషన్ను సాధించుకున్నాము. ఈ విషయాన్ని తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ సాక్షిగా అప్పటి ముఖ్యమంత్రివర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు లంబాడి హక్కుల పోరాట సమితి పోరాట ఫలితంగానే గూడాలను, తండాలను గ్రామపంచాయతీలుగా చేయడం జరిగిందని చెప్పడం జరిగింది. ఇలాంటి గొప్ప ఉద్యమాలలో ఏనాడు కనబడని మైపతి అరుణ్ కుమార్ అనే వ్యక్తి లంబాడీల ఆత్మగౌరవాన్ని కించపరిచే గతంలో పందులతో పోల్చిన మైపతి అరుణ్ కుమార్ అసలు గిరిజన ఆదివాసికి చెందిన వ్యక్తి కాదు అని. ఈరోజు నిజమైన ఆదివాసి సోదరుల మధ్యలో చిచ్చు పెట్టడానికి వస్తున్నాడు. దయచేసి ఆదివాసి సోదరులారా ఒక్కసారి ఆలోచన చేయండి. మైపతి అరుణ్ కుమార్ ఈరోజు మాయ మాటలు చెప్పి మీ మీద నాయకత్వం చలాయించడానికి, నిజమైన ఆదివాసులైన మీలో చిచ్చు పెట్టడానికి, రాజకీయంగా ఎదగడానికి వస్తున్నాడు. అదేవిధంగా కాబట్టి ఒక్కసారి ఆదివాసి సోదరులారా ఆత్మ పరిశీలన చేసుకోవాలి అని అన్నారు. అదేవిధంగా సిద్ధ బోయిన లక్ష్మీనారాయణ అనే వ్యక్తి ఒక టీచర్ లంబాడి నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇప్పిస్తానని ఆశ చూపి లక్షల రూపాయలు మసలు చేసిన చరిత్ర గిరిజన సమాజానికి అందరికీ తెలుసు ఈరోజు తుడుం దెబ్బ పేరుతో ఉద్యమం పేరుతో పబ్బం గడుపుకోవడానికి వస్తున్నాడు కనుక జూన్ 3వ తేదీన లంబాడీల ఆత్మగౌరవాన్ని కించపరచడానికి లక్ష్యంగా ములుగు నియోజకవర్గమైన పాకాల కొత్తగూడ లో జరిగే తుడుం దెబ్బ మీటింగ్ ను అడ్డుకుంటాం. అదేవిధంగా ఆరోజు జరిగే పరిణామాలకు మంత్రి సీతక్క తోపాటు ప్రభుత్వమే బాధ్యత వహించాలని హెచ్చరిస్తున్నాం. కాబట్టి ఆదివాసి సోదరులకు ఒక్కటే విన్నవిస్తున్నాము. అసలైన గిరిజన ఆదివాసి వ్యక్తి కానీ మైపతి అరుణ్ కుమార్ మాటల మాయలో పడకండి అని తెలియజేస్తున్నాను.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తేజావత్ వాసు నాయక్, జిల్లా ఉపాధ్యక్షుడు భూక్య బాలాజీ నాయక్, జిల్లా కార్యదర్శి భూక్య లాల్ సింగ్ నాయక్, చక్రవర్తి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# సెంట్రింగ్ కాంట్రాక్టర్ల అన్షిత వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలి

- బేసరత్తుగా క్షమాపణలు చెప్పాలని భారత రాజ్యాంగ హక్కుల పరిరక్షణ సమితి డిమాండ్




**సీకే న్యూస్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ రంజిత్ :** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాలాజీ నగర్ లో ఆదివారం అంబేద్కర్ మహనీయులకు 96వ జ్ఞానమాల కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో భాగంగా అంబేద్కర్ మహనీయులకు పూల మాలలు వేశారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి భారత రాజ్యాంగ హక్కుల పరిరక్షణ సమితి నిర్వాహకులు మహంకాళి భిక్షు.మాట్లాడుతూ సెంట్రింగ్ కాంట్రాక్టర్లు చేసిన అనుషిత వాక్యాలను వెనక్కు తీసుకోవాలి, బేసరత్తుగా క్షమాపణ చెప్పాలి, చరిత్ర తెలియనివాడు చరిత్రను సృష్టించలేడు, వందల ఏళ్లకు ముందు మా తాతలు ముత్తాతలు పడిన శ్రమలను గుర్తుకు తెచ్చుకుందాం, ఎందరో మహనీయుల శ్రమ ఫలితం, పోరాట ఫలితం, వందల కోట్లు సంపాదిస్తున్న రాజ్యాంగం రీత్యా పదవులు చేస్తున్న, ఉద్యోగం చేస్తున్న, తెల్ల బట్టలతో ఆత్మగౌరవంతో తిరుగుతున్న, వారందరికీ కృతజ్ఞతలు.ఈ విధంగా ఉంటున్నామంటే, కొందరి మహనీయుల పోరాటం, గౌతమ బుద్ధుని సామ్యవాదం, జ్యోతిరావు పూలే అక్షర ఆయుధం, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కలం నుండి జాలువారిన భారత రాజ్యాంగం బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ వికలాంగుల అభివృద్ధి ఆత్మగౌరవం పొందినాము, కానీ ఈ రోజు మన పరిస్థితి ఏమిటి. సౌకర్యాలు రాగానే మూలాలను మర్చిపోతున్నాం కుర్చీ రాగానే ఆ కురిసిన ప్రసాదించిన నిర్మాతను విస్మరిస్తున్నాం.కృతజ్ఞతలు లేని సమాజం ఎక్కువ కాలం స్వేచ్ఛగా బతకలేదు, అందుకే అగ్రవర్ణ అహంకార ధోరణి తో, మళ్లీ బానిసలుగా చేసే ప్రయత్నాలు రాబోతున్నాయి. ఎందరో మహనుభావులు త్యాగం చేస్తే నేడు మనం కనీసం కృతజ్ఞత కలిగి ఉందాం, హక్కులను కాపాడుకుంటూనే సామాజిక బాధ్యతలను గుర్తించుకుందాం,ఉద్యోగ వ్యాపారం కేవలం మీ కుటుంబం కోసమే కాదు మిమ్మల్ని ఈ స్థాయికి తీసుకొచ్చిన సమాజం కోసం మనం అందరం కృతజ్ఞత కలిగి ఉందాం, అని భారత రాజ్యాంగం హక్కుల పరిరక్షణ సమితి నిర్వాహకులు మహంకాళి భిక్షు కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు కొయ్యడ వెంకటేష్, భవన నిర్మాణ కార్మిక సంఘం ఉపాధ్యక్షులు,గౌరవ అధ్యక్షులు,కార్మికులు, కొయ్యడ అయిలయ్య, రమణారెడ్డి,సంగం కృష్ణ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి అండగా నిలిచిన ప్రముఖ కార్డియాక్ సర్జన్ డాక్టర్ అల్లాడి సృజన్

- బాధిత కుటుంబ పరిస్థితిని డాక్టర్ దృష్టికి తీసుకెళ్లిన పోతగాని పుల్లారావు




**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి** చింతకాని, మే 31: మండల పరిధిలోని రామకృష్ణాపురం గ్రామానికి చెందిన గుర్రం నాగేశ్వరరావు కుటుంబానికి ప్రముఖ కార్డియాక్ సర్జన్ డాక్టర్ అల్లాడి సృజన్ అండగా నిలిచి తన మానవత్వాన్ని చాటుకున్నారు.

కొంతకాలం క్రితం సంభవించిన వరదల సమయంలో నాగేశ్వరరావు తన భార్యతో కలిసి బండిపై ప్రయాణిస్తుండగా ప్రమాదవశాత్తు జారి కిందపడ్డారు. ఈ ఘటనలో ఆయన భార్య తీవ్ర గాయాల పాలై మృతి చెందగా, నాగేశ్వరరావు చేతికి తీవ్ర గాయమై విరిగిపోయింది. అనంతరం శస్త్రచికిత్సలు నిర్వహించినప్పటికీ చేయి పూర్తిస్థాయిలో కోలుకోలేదు. భార్యను కోల్పోయి, ఇద్దరు చిన్నారుల బాధ్యతలతో పాటు ఉపాధి లేక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటూ జీవనం సాగిస్తున్నారు.

ఇటీవల ఈ కుటుంబం దయనీయ పరిస్థితిపై పత్రికల్లో వచ్చిన కథనాన్ని రేపల్లెవాడ గ్రామానికి చెందిన పోతగాని పుల్లారావు ప్రముఖ కార్డియాక్ సర్జన్ డాక్టర్ అల్లాడి సృజన్ దృష్టికి తీసుకెళ్లారు. విషయం తెలుసుకున్న డాక్టర్ సృజన్ వెంటనే స్పందించి ఆ కుటుంబానికి తన వంతు సహాయం అందించేందుకు ముందుకొచ్చారు.


ఈ నేపథ్యంలో డాక్టర్ అల్లాడి సృజన్ స్వయంగా రామకృష్ణాపురం గ్రామానికి చేరుకొని బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. మూడు నెలలకు సరిపడా బియ్యం, కందిపప్పు, పల్లీలు, సబ్బులు తదితర నిత్యావసర సరుకులను అందజేసి కుటుంబానికి భరోసా కల్పించారు.

ఈ సందర్భంగా డాక్టర్ అల్లాడి సృజన్ మాట్లాడుతూ, భవిష్యత్తులో కూడా తనకు చేతనైన సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. అలాగే నాగేశ్వరరావు చిన్న కుమారుడి విద్యాభ్యాసానికి కూడా తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. పిల్లలను బాగా చదివించి మంచి భవిష్యత్తు కల్పించాలని కుటుంబ సభ్యులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో రామకృష్ణాపురం గ్రామానికి చెందిన జి రామారావు =ఎజూ, రేపల్లెవాడ గ్రామానికి చెందిన సామినేని ఫణీందర్, ప్రశాంత్, కళ్యాణ్‌తో పాటు రామకృష్ణాపురం గ్రామ యువకులు పాల్గొన్నారు.

## పుష్పలంకరణ -ఓడినింపు వేడుక మహోత్సవంలో పాల్గొన్న

తిర్లాపురం గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు.



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**చింతకాని మండల పరిధిలో నాగులవంచ గ్రామంలోని శ్రీ వంకాయలపాటి రామయ్య ఫంక్షన్ హాల్ నందు తిర్లాపురం గ్రామానికి చెందిన గోదా రామారావు -- సరిత దంపతులు, కుమార్తె సుష్మా స్వరాజ్ పుష్పలంకరణ -ఓడినింపు వేడుక మహోత్సవంలో తిర్లాపురం గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు పాల్గొని చిన్నారులను అక్షింతల వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో తిర్లాపురం గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీర బాబు, తిర్లాపురం బిఆర్ఎస్ నాయకులు గోగుల నరసింహారావు, బండి రామారావు, గోద రవీందర్,బండి సైదులు, స్వర్ణ కంటే నాగేశ్వరావు, గోదా ప్రసాదు, గోదా వెంకన్న, గోద వీరేందర్, గోదావీరబాబు, బండి గోపీనాథ్,బండి యాకోబ్, రెడ్డి బోయిన రామారావు , చింతల రామకృష్ణ, మడిపల్లి గోపి లాల్,మడిపల్లి రామకృష్ణ , మడిపల్లి మంగరావు,మడిపల్లి పెంటయ్య, మరీదు భూపతి రావు, మరీదు రామ్ -లక్ష్మణ్ గోగుల పెంటయ్య, గోగుల నవీన్, తదితరులు పాల్గొన్నారు.లి

## ఓణీల ఫంక్షన్ కార్యక్రమంలో పాల్గొన్న చింతకాని మండల అధికారులు.

**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**కొణిజర్ల మండలం బస్వాపురం గ్రామంలో జరిగిన చింతకాని మండలం నేరడ రెవిన్యూ జిపిఓగా పనిచేస్తున్న వెంకటేష్ కుమార్తె ఓణీల ఫంక్షన్ కార్యక్రమంలో మండల తాసిల్దార్ బాబ్జి మండల ఆర్ఐ ఏకవీర సిపిఐ మండల కార్యదర్శి దుసరి గోపాలరావు నేరడ గ్రామ సర్పంచ్ దూసరి నేతాజీ ఆత్మ కమిటీ డైరెక్టర్ కొప్పుల గోవిందరావు నేరడ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు



మంకెన నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు

## క్రికెట్ పీపీఎల్ సీజన్ (2) పొలంపల్లి లో విన్నర్, చందు వారియర్స్,




- రన్నర్, ఆర్పి కింగ్స్,
- బహుమతులు అందజేసిన సర్పంచ్ రాజలక్ష్మి స్వామి,
- మ్యాచ్ లో పాల్గొన, ఉప సర్పంచ్ సత్య గౌడ్
- పొలంపల్లి యువత క్రీడాలతో పాటు వ్యవసాయ రంగంలో ముందు,

**మే 31 (సి కే న్యూస్) చేగుంట,**చేగుంట మండలం పొలంపల్లి గ్రామంలో శనివారం నాడు క్రికెట్ పిపిఎల్ సీజన్ (2) ప్రారంభించారు, రెండు రోజులుగా జరిగిన మ్యాచ్ లో నాలుగు జట్టులు పాల్గొనగా, జట్టు (1) కృష్ణా రాయల్, జట్టు (2) గణేష్ టైగర్స్, జట్టు (3)ఆర్ పి కింగ్స్, జట్టు (4) చందు వారియర్స్, పాల్గొనగా, ఆదివారం నాడు, ఫైనల్ ఆర్ పి కింగ్స్, చందు వారియర్స్ జట్టు తలబడడంతో చందు వారియర్స్, విన్నర్ టీం విజయం సాధించారు, పిపిఎల్ సీజన్ (2) కు ముఖ్యఅతిథిగా కొండి రాజులక్ష్మి స్వామి పాల్గొని వారు మాట్లాడుతూ, యువత చదువుతోపాటు క్రీడాలవైపు మొగ్గు చూపాలి అని కోరుతూ, క్రీడలలో పొలంపల్లి యువత యువత మండల స్థాయి నుంచి జిల్లా స్థాయి రాష్ట్ర స్థాయికి, ఎదుగుతూ గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని, వారు కోరారు, ఉపసర్పంచ్ సత్య గౌడ్, మాట్లాడుతూ యువత చదువుతో, ముఖ్యంగా క్రీడాలతో పాటు మరియు వ్యవసాయ రంగంలో ముందు ఉండడం ఎంత సంతోషకరం, యువత క్రీడాలలో ముందుకు సత్తా చాటడం సంతోషకరం, క్రీడలలో గెలుపు ఓటమి సహజం, అని అన్నారు, పిపిఎల్ సీజన్ (2) ప్రారంభించడానికి, సహకరించిన దాతలు, గ్రామ సర్పంచ్ కొండి రాజ్యలక్ష్మి స్వామి,10000, మాజీ సర్పంచ్ వెన్నెల నిర్మల సత్యం,2000, వై శివకుమార్, 8000, జి గణేష్ 3000, టి భాస్కర్ 2000, మాజీ వార్డ్ మెంబర్ కుక్కల శ్యామల సతీష్,2000, పి.చంద్రం 3000, సిహెచ్ కృష్ణ 3600 ఆర్ ప్రశాంత్ గౌడ్ 3000, ఈ టోర్నమెంట్ కు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు, మరియు మాజీ సర్పంచులకు మాజీ ఉప సర్పంచ్ లకు మాజీ వార్డు మెంబర్లు, వివిధ యూత్ అధ్యక్షులు యువతకు, గ్రామ పెద్దలకు గ్రామ ప్రజలు క్రీడా ప్రాంగణానీకి సహకరించిన, మరబోయిన ఐలయ్య, పర్వతాలు, శ్రీను కు నమస్కరిస్తున్నాం, పొలంపల్లి జరుగుతున్న క్రికెట్ ప్రీమియం సీజన్ (2) కార్యక్రమాన్ని విజయవంతంగా జరిగింది, ఈ కార్యక్రమంలో యువత ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు,

## జావిద్ కు నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు..




**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి :**ఇటీవల రోడ్డు ప్రమాదంలో అకాల మరణం చెందిన టీపీసీసీ సభ్యుడు ,ఖమ్మం నగర పార్టీ మాజీ అధ్యక్షుడు శ్రీ జావీద్ సంతాప సభ కార్యక్రమంలో పాల్గొని, వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించి జావీద్ సేవలను స్మరించుకుంటూ, వారి ఆత్మకు శాంతి చేకూరాలని, అలాగే వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, ఈ విషాదాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని ప్రసాదించాలని భగవంతుడిని ప్రార్థించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు.

ఈ కార్యక్రమంలో... రాష్ట్ర విత్తన అభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి, మత్కేపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆలస్యం బసవయ్య,నెల్లూరి రమేష్,గజ్జల వెంకన్న, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ. జనరల్ సెక్రెటరీ. మూడుముంతల గంగరాజు, అంబేద్కర్ నాగరాజు,తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

# మహిళాభ్యున్నతే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం...

- మహిళా ఆర్థిక అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి సారించిన కాంగ్రెస్ ప్రభుత్వం...
- మహిళల గురించి మాట్లాడే నైతిక హక్కు బీఆర్ఎస్ కు లేదు..
- వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి

**పెబ్బేరు మే31 (సి కే న్యూస్)**తెలంగాణ రాష్ట్రంలోని మహిళాల అభ్యున్నతే పరమావధిగా నేడు కాంగ్రెస్ ప్రభుత్వం పాలన కొనసాగిస్తుందని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.ఆదివారం పెబ్బేరు మండల కేంద్రంలోని సహారా ఫంక్షన్లో ఏర్పాటు చేసిన చీరల పంపిణీ కార్యక్రమానికి వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి, జిల్లా అధ్యక్షులు శివసేనరెడ్డి హాజరై మాట్లాడారు.గత నియంత ప్రభుత్వ అవినీతి అక్రమాలను ఎండగట్టి కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టిన ప్రజలకు సేవ చేసేందుకే తాను ఎల్లవేళలా కృషి చేస్తానని ఎమ్మెల్యే పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ప్రమాణం స్వీకారం చేసిన వెంటనే మొదటి సంతకం ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం ఫైల్ పైనే సంతకం చేశారని ఎమ్మెల్యే చెప్పారు.కేవలం వనపర్తి నియోజకవర్గంకు సంబంధించి ఇప్పటివరకు 30 కోట్ల 29 లక్షల రూపాయలను ప్రభుత్వం ఆర్టీసీకి చెల్లించిందని ఆయన తెలిపారు.రేషన్ కార్డులు లేక అవస్థలు ఎదుర్కొంటున్న ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి ఇంటికి రేషన్ కార్డులను అందజేస్తుందని కేవలం వనపర్తి నియోజకవర్గం లో 37,500 కొత్త రేషన్ కార్డులను ప్రజలకు అందజేసినట్లు ఎమ్మెల్యే వివరించారు.రేషన్ కార్డులు అందుకున్న ప్రతి ఒక్కరికి దేశంలోనే ఎక్కడా లేని విధంగా సన్న బియ్యాన్ని అందిస్తున్న ప్రభుత్వం కేవలం కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఆయన అన్నారు.గత ప్రభుత్వం పంపిన చేసిన బతుకమ్మ చీరలను మహిళలు ఏ ఒక్కరు ధరించలేదని కేవలం అవి వ్యవసాయ పొలాల్లో అడవి పందులు రాకుండా ఉండేందుకు కట్టుకునేందుకే పనికి వచ్చాయని ఆయన అన్నారు.నేడు కాంగ్రెస్ ప్రభుత్వం పంపిణీ చేస్తున్న ఇందిరమ్మ చీరలు నాణ్యవంతంగా ఉండడంతో మహిళలు సంతోషంగా ధరించి వస్తున్నారని ఆయన అన్నారు.200 రూపాయల ఉచిత కరెంటు ఇచ్చి నిరుపేదలకు కరెంటు కష్టాలు దూరం చేసిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు.మహిళలకు వడ్డీ లేని రుణాలు, అమ్మ ఆదర్శ పాఠశాలలకు చైర్మన్లుగా, ఆర్టీసీ బస్సులకు ఓనర్లుగా, సోలార్ ప్లాంట్లకు ఓనర్లుగా, ఎన్నో రకాలుగా మహిళలను చైతన్యవంతం చేస్తూ వారి ఆర్థిక పురోభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేసిందని ఆయన పేర్కొన్నారు.రానున్న రోజుల్లో సూపర్ మార్కెట్లు రైస్ మిల్లులు గోదాముల సైతం మహిళల నిర్వహణతో ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.నేడు మహిళల గురించి నాడు ఏ ఒక్కరికి మంత్రి పదవి ఇవ్వలేదని ఇంట్లో కూతుర్ని ఇబ్బందులు పెట్టేవారు రాష్ట్రంలోని మహిళలను ఏ విధంగా మంచిగా చూస్తారని ఆయన ప్రశ్నించారు.కాంగ్రెస్ ప్రభుత్వ పాలనను చూసి కళ్ళు మండుతున్నాయని కుళ్ళుకొని చేస్తున్నారని అలాంటివారికి అభివృద్ధి సంక్షేమ ఫలాలే బుద్ధి చెబుతాయని ఆయన అన్నారు.కార్యక్రమంలో పెబ్బేరు మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, వైస్ చైర్మన్ సుమిత్ర ఎల్లారెడ్డి, స్థానిక కౌన్సిలర్లు మార్కెట్ యార్డ్ అధ్యక్షురాలు,ప్రమోదిని రెడ్డి, ఉపాధ్యక్షులు విజయవర్ధన్ రెడ్డి,కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు దయాకర్ రెడ్డి,పెబ్బేరు మండల అధ్యక్షుడు రామిరెడ్డి,కాంగ్రెస్ పార్టీ సర్పంచులు,నాయకులు కార్యకర్తలు,అధికారులు తదితరులు పాల్గొన్నారు





# జూన్ 2న రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలి

మధిరనియోజక వర్గం ఇన్చార్జి మాజీ జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు పిలుపు.




**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ ఆదేశాల మేరకు మధిర నియోజకవర్గ పార్టీ శ్రేణులకు నియోజకవర్గ ఇంచార్జ్,మాజీ జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు పిలుపు

నియోజకవర్గంలోని అన్ని మండల కేంద్రాల్లో,అన్ని గ్రామాల్లో జాతీయ జెండాను, పార్టీ పతాకాన్ని ఎగురవేసి, పెద్ద ఎత్తున సంబరాలు నిర్వహించాలి.

పార్టీ నాయకులు, కార్యకర్తలు,శ్రేణులంతా పాల్గొనాలని, ప్రజలతో కలిసి అవతరణ వేడుకలు ఘనంగా జరపాలి.

14 ఏళ్ల అలుపెరగని పోరాటంతో, ఉద్యమ రథసారథి కేసీఆర్ గారి సారథ్యంలో సాధించిన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించాలని మధిర నియోజకవర్గ పార్టీ ఇంచార్జ్ లింగాల కమల్ రాజు కోరారు..

## జవీ=ఖీ చెక్కులు పేదలకు వరం... ఆపదలో అండగా ప్రజా ప్రభుత్వం...



సి కే న్యూస్ ముఖ్యమంత్రి సహాయ నిధి (జవీ=ఖీ) చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేసిన గంగారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాడి వెంకటేశ్వర్లు మరియు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు...
మంత్రివర్యులు ధనసరి అనసూయ సీతక్క గారి ఆదేశాల మేరకు, జిల్లా అధ్యక్షులు భూక్య ఉమా గారి సూచనల మేరకు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాడి వెంకటేశ్వర్లు గారి ఆధ్వర్యంలో...
గంగారం మండలంలో దుబ్బగూడం గ్రామానికి చెందిన గోపు భరత్ కు 35000/ రూపాయల చెక్కును పోనుగొండ్ల గ్రామానికి చెందిన పే రామ్ చరణ్ తేజ కు 60000/ రూపాయలు విలువ గల చెక్కులను లబ్ధిదారులకు మండల కాంగ్రెస్ పార్టీ బృందం పంపిణీ చేశారు...
ఈ కార్యక్రమంలో సర్పంచ్ ముడిగే వీరభద్ర పోతయ్య, గుంట రామారావు, జెజ్జరి రాము పూనెం సంధ్య సందీప్, పార్టీ అధికార ప్రతినిధి బూర్కా యాదగిరి, మండల నాయకులు శ్రీను యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఈసం హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు...

## దేవుళ్లు, మతాల పేరిట రాజకీయం చేయం!

- అన్ని మతాల ఆత్మగౌరవ పరిరక్షణే ప్రజా ప్రభుత్వ విధి
- రూ. 3.30 కోట్లతో కూసుమంచి గణపేశ్వరాలయ పునర్నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమంలో మంత్రి పొంగులేటి
- పుష్కరాల నాటికి భద్రాద్రి పనులు పూర్తి అవుతాయని వెల్లడి



సి కె న్యూస్ ప్రతినిది: దేవుళ్లు, మతాల పేరిట రాజకీయం చేయడం తమ ప్రభుత్వ విధానం కాదని, అన్ని మతాలను సమానంగా గౌరవిస్తూ మత సామరస్యానికి ప్రతీకగా నిలవడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. కూసుమంచి మండల కేంద్రంలోని చారిత్రాత్మక శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం (గణపేశ్వరాలయం) పునర్నిర్మాణ, అభివృద్ధి పనులకు రూ.3.30 కోట్ల వ్యయంతో ఆదివారం ఆయన శంకుస్థాపన చేశారు. ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.లతో కలిసి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.
ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి గారు మాట్లాడుతూ.. ప్రతి మతం ఆత్మగౌరవాన్ని, సంస్కృతిని కాపాడుతామని.. దేవాలయాలతో పాటు చర్చిలు, మసీదుల అభివృద్ధికి సమాన ప్రాధాన్యం ఇస్తున్నట్లు వివరించారు. ఇటీవల సమ్మక్క-సారలమ్మ జాతరను అత్యంత వైభవంగా నిర్వహించడమే ఇందుకు నిదర్శనమన్నారు.
గత ప్రభుత్వం భద్రాచలం ఆలయ అభివృద్ధికి వంద కోట్లు ఇస్తామని ప్రకటించి.. ఒక్క రూపాయి కూడా ఇవ్వకుండా మోసం చేసిందని మంత్రి విమర్శించారు. ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భద్రాద్రి ఆలయ సమగ్ర రూపురేఖలు మార్చేందుకు రూ.350 కోట్లు కేటాయించి పనులకు శంకుస్థాపన చేశారని, వారం పది రోజుల్లోనే పనులు ప్రారంభమవుతాయని స్పష్టం చేశారు. ఆలయ పరిసరాల్లో భూసేకరణ కోసమే ఇప్పటికే రూ. 68 కోట్లు ఖర్చు చేశామన్నారు.
రాబోయే గోదావరి పుష్కరాల నాటికి భద్రాచలం పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి పేర్కొన్నారు. బాసర నుంచి భద్రాచలం వరకు గోదావరి తీరంలోని పుణ్యక్షేత్రాల అభివృద్ధికి ప్రభుత్వం రూ.1,000 కోట్లు మంజూరు చేసిందని, అందులో భాగంగానే గణపేశ్వరాలయ పనులను చేపట్టామన్నారు.
అనంతరం గోరీలపాడు తండాలో నిర్వహించిన సత్ శ్రీ గుడివాళి భవాని (సీతమ్మ తల్లి) జాతరకు హాజరైన మంత్రి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. జాతరకు వేలాదిగా తరలివచ్చిన భక్తుల మధ్య మంత్రి పర్యటన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. జాతర ప్రాంగణం భక్తుల నినాదాలు, సాంస్కృతిక కార్యక్రమాలతో సందడిగా మారింది.
ఈ సందర్భంగా మంత్రి గిరిజన మహిళలతో కొద్దిసేపు ఆత్మీయంగా మాట్లాడి వారి సమస్యలు, సంక్షేమ పథకాల అమలుపై ఆరా తీశారు. మహిళలు తమ గ్రామాలకు సంబంధించిన పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లగా, గిరిజనుల అభివృద్ధి, సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని హామీ ఇచ్చారు.
ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఇరిగేషన్ అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, దేవాదాయ శాఖ అధికారులు, ఆర్డీఓ శ్రీనివాస్, తహసీల్దార్ సైదులు, స్థానిక ప్రజాప్రతినిధులు, అర్చకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వడదెబ్బకు వృద్ధుడు మృతి.



తల్లాడ,మే 31 (సీకే న్యూస్ ప్రతినిధి విజయ్ : మండల పరిధిలోను కిష్టాపురం గ్రామానికి చెందిన శీలం ప్రతాపరెడ్డి వడదెబ్బతో మృతి చెందారు (85) వ్యవసాయ పనులు ముగించుకొని ఇంటికి వచ్చిన కొద్దిసేపటికి మృతి చెందడం జరిగినది. మృతునికి కుమారుడు, ఇద్దరు కుమార్తెలు ప్రతాపరెడ్డి మృతితో గ్రామంలోని ప్రజలందరి శోక సంద్రంలో మునిగారు.

## రూ. 5.20 కోట్లతో కొండాపురం--పొన్నెకల్లు రోడ్డు పనులకు శంకుస్థాపన

### సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా ప్రజా ప్రభుత్వం: మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



సి కె న్యూస్ ప్రతినిది: ప్రజల ఆశీర్వాదంతో ఏర్పడిన ప్రజా ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధిని రెండు కళ్లుగా చేసుకుని ముందుకు సాగుతోందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఖమ్మం రూరల్ మండలం కొండాపురం గ్రామంలో రూ. 5.20 కోట్ల వ్యయంతో పొన్నెకల్లు నుండి కొండాపురం వరకు నిర్మించనున్న బీటీ రోడ్డు పనులకు ఆదివారం ఆయన శంకుస్థాపన చేశారు. ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి, జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ లతో కలిసి ఆయన ఈ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడారు.
రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు ప్రతికూలంగా ఉన్నప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో ప్రభుత్వం ఎక్కడా వెనుకడుగు వేయడం లేదని మంత్రి పొంగులేటి గారు స్పష్టం చేశారు. సంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తూనే, రాష్ట్రవ్యాప్తంగా మౌలిక సదుపాయాల కల్పనకు పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్నామని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో నాణ్యమైన రహదారుల నిర్మాణం ద్వారా ప్రజల రాకపోకలు సులభతరం కావడంతో పాటు వ్యవసాయ ఉత్పత్తుల రవాణాకు ఎంతో ఉపయోగపడుతుందని, కొండాపురం--పొన్నెకల్లు రోడ్డు పూర్తయితే ఈ ప్రాంత రవాణా వ్యవస్థ మరింత మెరుగుపడుతుందని పేర్కొన్నారు.
రైతును రాజు చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఏర్పడిన తొలి ఏడాదిలోనే 25 లక్షల మంది రైతులకు రూ.21 వేల కోట్ల మేర (రెండు లక్షల రూపాయల వరకు) రైతు రుణమాఫీ చేశామని మంత్రి గారు వివరించారు. కేంద్ర ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించి బాధ్యత ముగించుకుంటే, రాష్ట్ర ప్రభుత్వం మాత్రం అన్ని రకాల పంటలను మద్దతు ధరతో కొనుగోలు చేస్తోందని చెప్పారు. సన్న వడ్లకు మద్దతు ధరతో పాటు క్వింటాల్‌కు రూ.500 బోనస్ కూడా అందజేస్తున్నామని తెలిపారు.
పేదలకు పక్కా గృహాలు అందించే ఇందిరమ్మ ఇళ్ల పథకం రెండో విడత మంజూరు ప్రక్రియ జూన్ 1 (సోమవారం) నుంచే ప్రారంభం కానుందని మంత్రి గారు వెల్లడించారు. ఈ విడతలో మరో 2.50 లక్షల ఇళ్లను మంజూరు చేయనున్నట్లు, ప్రతి నియోజకవర్గానికి 2 వేల ఇళ్లను కేటాయిస్తామని చెప్పారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి నాలుగు విడతల్లో రూ.5 లక్షల ఆర్థిక సహాయంతో ఇళ్ల నిర్మాణం చేపట్టేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఇప్పటికే మంజూరైన 4.50 లక్షల ఇళ్లకు సంబంధించి ప్రతి సోమవారం లబ్ధిదారుల ఖాతాల్లో నిధులు జమ చేస్తున్నట్లు తెలిపారు.
ప్రభుత్వం ఏర్పడిన తొలి రెండేళ్లలోనే 72 వేల మంది నిరుద్యోగ యువతకు నియామక పత్రాలు అందించామని మంత్రి తెలిపారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, పేద కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, కొత్త రేషన్ కార్డుల జారీ, రేషన్ కార్డు కలిగిన కుటుంబాలకు సన్న బియ్యం పంపిణీ వంటి సంక్షేమ కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేస్తున్నామని వివరించారు.
ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఇరిగేషన్ అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, ఆర్డీఓ శ్రీనివాస్, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## సీనియర్ జర్నలిస్టు నాయకులకు ఘన సన్మానం

### పత్రికా విలువల పరిరక్షణకు, జర్నలిస్టుల ఐక్యతకు ప్రాధాన్యం ఇవ్వాలి: ఉప్పాల లక్ష్మణ్



సి కె న్యూస్ ప్రతినిది వికారాబాద్
తెలంగాణ జర్నలిస్టుల సంఘం వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు, దినపత్రిక ఎతిమాద్ వికారాబాద్ ప్రతినిధి మొహమ్మద్ అబ్దుల్ ఖాదర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో పలువురు సీనియర్ జర్నలిస్టు నాయకులను ఘనంగా సన్మానించారు.
ఈ సందర్భంగా తెలంగాణ జర్నలిస్టుల సంఘం సలహా మండలి చైర్మన్, భారత ప్రెస్ కౌన్సిల్ మాజీ సభ్యుడు ఉప్పాల లక్ష్మణ్, హైదరాబాద్ జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ సభ్యుడు ఎం.ఆర్. ఘోరీ, తెలంగాణ జర్నలిస్టుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ ఖలీల్ అహ్మద్, సంగారెడ్డి జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ సభ్యుడు ఎం.ఏ. సిద్ధిక్ అహ్మద్లను శాలువాలతో సత్కరించి, పుష్పగుచ్ఛాలు అందజేసి ఘనంగా అభినందించారు.
ఈ సందర్భంగా ఉప్పాల లక్ష్మణ్ మాట్లాడుతూ, పత్రికా విలువల పరిరక్షణతో పాటు జర్నలిస్టుల ఐక్యత నేటి పరిస్థితుల్లో అత్యంత అవసరమని పేర్కొన్నారు. ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడం, ప్రజాస్వామ్య విలువలను బలోపేతం చేయడం, ప్రజలకు వాస్తవ సమాచారాన్ని చేరవేయడం వంటి కీలక బాధ్యతలను జర్నలిస్టులు నిర్వర్తిస్తున్నారని అన్నారు.
వక్తలు మాట్లాడుతూ, జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ, సంక్షేమం, వృత్తిపరమైన అభివృద్ధి కోసం సంఘటిత కృషి అవసరమని అభిప్రాయపడ్డారు. రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టుల సమస్యల పరిష్కారం, వారి సంక్షేమం కోసం తెలంగాణ జర్నలిస్టుల సంఘం నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు.
కార్యక్రమంలో పాల్గొన్న జర్నలిస్టులు, మీడియా ప్రతినిధులు, సామాజిక ప్రముఖులు మరియు సంఘం నాయకులు జర్నలిస్టుల ఐక్యతను మరింత బలోపేతం చేయాలని ఆకాంక్షించారు.

## కరీంనగర్‌లో తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా విస్తృత స్థాయి సమావేశం ఘనంగా నిర్వహణ




సి కె న్యూస్ ప్రతినిది కరీంనగర్:తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షురాలు గంగినిపల్లి అరుణ గారి అధ్యక్షతన జిల్లా విస్తృత స్థాయి సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు, మండల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులకు నియామక పత్రాలను అందజేశారు.
సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాధం రజిని కుమార్ యాదవ్ కి రాష్ట్ర కార్యదర్శి అఖిల్ పాషా , జిల్లా అధ్యక్షురాలు గంగినిపల్లి అరుణ, జిల్లా నాయకులు, మండల నాయకులు, మహిళా నాయకులు, యువజన నాయకులు మరియు పార్టీ కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు.
అనంతరం జరిగిన సమావేశంలో పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం, గ్రామ కమిటీల ఏర్పాటు, పార్టీ విస్తరణ, రాబోయే కార్యక్రమాల నిర్వహణపై విస్తృతంగా చర్చించారు.
ఈ సందర్భంగా మాధం రజిని కుమార్ యాదవ్ మాట్లాడుతూ, కరీంనగర్ వంటి ప్రధాన నగరానికి ఇప్పటివరకు ఐటీ పార్క్ రాకపోవడం పాలక పార్టీల వైఫల్యానికి నిదర్శనమని అన్నారు. బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు ప్రజల ముందు ప్రత్యర్థులుగా కనిపించినా, తమ రాజకీయ మరియు ఆర్థిక ప్రయోజనాల విషయంలో ఒక్కటవుతాయని విమర్శించారు. బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు, మైనారిటీలు మరియు అణగారిన వర్గాలకు రాజకీయ అవకాశాలు దక్కకుండా చేస్తున్న వ్యవస్థను మార్చేందుకే తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఆవిర్భవించిందన్నారు.
తెలంగాణలో బీసీ రాజ్యాధికారం సాధించే వరకు పార్టీ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. పార్టీ సిద్ధాంతాలను ప్రతి గ్రామానికి తీసుకెళ్లి తెలంగాణ రాజ్యాధికార పార్టీని ప్రజల ఉద్యమంగా తీర్చిదిద్దాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.
జిల్లా అధ్యక్షురాలు గంగినిపల్లి అరుణ మాట్లాడుతూ, నూతనంగా పార్టీ పదవుల బాధ్యతలు స్వీకరించిన నాయకులందరికీ హృదయపూర్వక అభినందనలు తెలిపారు. పార్టీ ఇచ్చిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ బీసీ రాజ్య సాధన కోసం మరింత కష్టపడి పనిచేయాలని కోరారు.
రాష్ట్ర కార్యదర్శి అఖిల్ పాషా మాట్లాడుతూ, ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో పార్టీని మరింత విస్తృతంగా తీసుకెళ్లాలని, ప్రతి గ్రామంలో పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని వేగవంతం చేసి జిల్లాలో బలమైన పార్టీ నిర్మాణానికి నాయకులు కృషి చేయాలని పిలుపునిచ్చారు.
ఈ సమావేశంలో జిల్లా, మండల స్థాయి నాయకులు, మహిళా నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కొత్తగూడ నూతన ఎఫ్.ఆర్.ఓ గా ఎస్. వంశీకృష్ణ



మహబూబాబాద్:::: కొత్తగూడ మండల నూతన అటవీ శాఖాధికారిగా (ఖీ=ూ) ఎస్. వంశీకృష్ణ నియమితులయ్యారు. గతంలో ములుగు జిల్లా వాజేడు, వెంకటపురం మండలాల్లో పనిచేసిన ఆయన, బదిలీపై ఇక్కడ బాధ్యతలు చేపట్టనున్నారు. ప్రస్తుతం పనిచేస్తున్న అధికారి వాజహిత్ పస్రకు బదిలీ అయ్యారు.

## అశ్రు నివాళులు



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి నాగులవంచ గ్రామ పంచాయతీ లో ట్రాక్టర్ డ్రైవర్ గా పనిచేస్తున్న పడిశాల.గోపి అకాల మరణం చెందడం పట్ల చింతిస్తూ... శోఖాతప్త హృదయాలతో "అశ్రు నివాళులు" అర్పిస్తూ....గోపి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ...వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాము...
గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ (ుబఎఱ),
మండల కమిటీ - చింతకాని

## కొత్తగూడెం ఫైర్ స్టేషన్ ఆఫీసర్ పుల్లయ్యకు ఘన సన్మానం



భద్రాద్రి కొత్తగూడెం సి కే న్యూస్ మే 31 :జిల్లాలో ఫైర్ శాఖలో సుదీర్ఘకాలం సేవలందించిన కొత్తగూడెం ఫైర్ స్టేషన్ ఆఫీసర్ పుల్లయ్య ఆదివారం పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా సహచర అధికారులు, సిబ్బంది ఆయనకు ఘనంగా వీడ్కోలు పలికి సన్మానించారు.ఉద్యోగ జీవితమంతా క్రమశిక్షణ, అంకితభావం, సేవా దృక్పథంతో విధులు నిర్వహించిన పుల్లయ్య అనేక అగ్నిప్రమాదాలు, అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు సేవలందించి మంచి పేరు సంపాదించుకున్నారు. ఆయన సేవలను గుర్తు చేసుకుంటూ సహచరులు ప్రశంసలు కురిపించారు.

వీడ్కోలు కార్యక్రమంలో పలువురు అధికారులు మాట్లాడుతూ, పుల్లయ్య శాఖ అభివృద్ధికి చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. పదవీ విరమణ అనంతరం ఆయన ఆరోగ్యంగా, ఆనందంగా కుటుంబ సభ్యులతో సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పుల్లయ్య మాట్లాడుతూ, తనకు సహకరించిన ఉన్నతాధికారులు, సహోద్యోగులు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఉద్యోగ జీవితంలో పొందిన అనుభవాలు తనకు ఎప్పటికీ మధుర జ్ఞాపకాలుగా నిలిచిపోతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో ఫైర్ శాఖ అధికారులు, సిబ్బంది, స్నేహితులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## బీజేపీలోకి పార్టీలో చేరిన కాంగ్రెస్- బిఆర్ఎస్ నేతలు



నర్సంపేట సి కే న్యూస్ :నర్సంపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి ప్రత్యామ్నాయ శక్తి భారతీయ జనతా పార్టీ మాత్రమేనని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణా ప్రతాప్ రెడ్డి స్పష్టం చేశారు.

బీజేపీ మండల అధ్యక్షులు తడుక వినయ్ గౌడ్,ధర్మారం క్రాంతికుమార్ ఆధ్వర్యంలో ఆదివారం రాణా ప్రతాప్ రెడ్డి సమక్షంలో బీజేపీ భారీ చేరికలు జరిగాయి.బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు,ముచ్చింపుల గ్రామ ప్రముఖులు కక్కెర్ల సురేష్

బిఆర్ఎస్ పార్టీని వీడి బీజేపీ కండువా కప్పుకున్నారు.వారితో పాటు కొత్తపెల్లి మధుకర్ శీలం ప్రవీణ్,కాంగ్రెస్ పార్టీకి చెందిన నడిగొట్టు ధర్మేందర్,బీజేపీలో చేరారు.

ఈ సందర్భంగా రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ. "గత బిఆర్ఎస్ , ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాలు రెండూ మోసపూరిత హామీలతో ప్రజలను వంచించాయి. ఏ ఒక్క హామీనీ పూర్తిస్థాయిలో అమలు చేయలేదు.ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ నాయకత్వం, బీజేపీ సిద్ధాంతాల పట్ల ఆకర్షితులై, నియోజకవర్గంలో పటిష్టమైన నాయకత్వంపై విశ్వాసంతోనే ఇతర పార్టీల సీనియర్ నేతలు బీజేపీ వైపు వస్తున్నారు.రాబోయేది బీజేపీ శకమే" అని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్లు సీజ్

- ట్రాక్టర్ ఓనర్లపై కేసు నమోదు
- అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తప్పవు
- ఎస్సై బానోత్ వెంకన్న




నర్సింహులపేట, సి కే న్యూస్ అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లను నర్సింహులపేట పోలీసులు ఆదివారం పట్టుకున్నారు. మండల పరిధిలోని జయపురం ఆకేరు వాగు నందు ఎలాంటి పర్మిషన్ లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ముగ్గురు ట్రాక్టర్ డ్రైవర్లు మరియు వారి ఓనర్లపై కేసు నమోదు చేసి రెండు ఇసుక లోడుతో ఉన్న ట్రాక్టర్లను ఇసుక లోడు చేయడం కోసం సిద్ధంగా ఉన్న ట్రాక్టర్లను సీజ్ చేసి సదరు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై భానోత్ వెంకన్న తెలిపారు. ఎవరైనా సరే అనుమతి లేకుండా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని వారు అన్నారు.

# నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు





తల్లాడ /మే /31.సీకే న్యూస్ ప్రతినిధి విజయ్ అన్నారుగూడెం గ్రామానికి చెందిన ఇస్నాపల్లి రజిని --- వెంకటేశ్వర్లు (లేట్ )దంపతుల నూతన గృహప్రవేశ కార్యక్రమం ఆదివారం అన్నారుగూడెం గ్రామంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి గోవింద్ శ్రీనివాసరావు, అన్నారుగూడెం మాజీ సర్పంచ్ మారెళ్ళ మమత, మాజీ ఎంపీటీసీ తుమ్మలపల్లి సత్యవతి,మాజీ వీడిసి చైర్మన్ మారెళ్ల మల్లికార్జునరావు, తల్లాడ మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు తుమ్మలపల్లి రమేష్, అన్నారుగూడెం మాజీ ఎంపీటీసీ తాళ్ల జోసెఫ్ హాజరై నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. పేదల సంక్షేమ ధ్యేయంగా ఈ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. పేదవాడి సొంతింటి కలను నెరవేర్చే ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. ఇందిరమ్మ ఇళ్లను లబ్ధిదారులకు అందే విధంగా కృషి చేస్తున్న సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ గారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. రాబోయే రోజుల్లో ఇందిరమ్మ ఇళ్ళను ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ గారి సహకారంతో గ్రామంలో లబ్ధిదారులకు అందే విధంగా కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులను, కుటుంబ సభ్యులు శాలవాలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గొడ్ల కిసింది, కొత్తపల్లి ప్రభాకర్ రావు, సాగరు, కొత్తపల్లి వెంకటయ్య, సూద వెంకటేశ్వర్లు వార్డు మెంబర్ ముత్తయ్య, తాళ్లూరి వెంకటేశ్వర్లు, యూత్ కాంగ్రెస్ నాయకులు విజయ్ రాకేష్, కుటుంబ సభ్యులు కార్యకర్తలు పాల్గొన్నారు

# మహమ్మద్ జావేద్ సేవలకు కాంగ్రెస్ పార్టీ ఘన నివాళి

- పార్టీ కష్టకాలంలో అంకితభావంతో పనిచేసిన నాయకుడని కొనియాడిన నేతలు
- జావేద్ భాయ్ ఆశయాలను కొనసాగించనున్న షహెలా



సి కె న్యూస్ ఖమ్మం:కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ ఖమ్మం నగర కాంగ్రెస్ అధ్యక్షుడు, టీపీసీసీ సభ్యుడు మహమ్మద్ జావేద్ భాయ్ సేవలను స్మరించుకుంటూ ఆదివారం ఖమ్మం నగరంలోని రెడ్ హిల్స్‌లో ఘన స్మారక సభ నిర్వహించారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో అకాల మరణం చెందిన జావేద్ భాయ్ చిత్రపటానికి పూలమాలలు వేసి కాంగ్రెస్ అగ్రనేతలు నివాళులర్పించారు. ఆయన అకాల మరణం పార్టీకి, ఖమ్మం నగరానికి తీరని లోటని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ తెలంగాణ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, కాంగ్రెస్ సీనియర్ నేత మహమ్మద్ అజహరుద్దీన్, తెలంగాణ ప్రభుత్వ సలహాదారు వి. హనుమంతరావు, సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. జావేద్ భాయ్ పార్టీ పట్ల చూపిన నిబద్ధత, క్రమశిక్షణ, సేవాభావాన్ని కొనియాడుతూ ఆయన సేవలను గుర్తు చేసుకున్నారు.

ప్రత్యేకంగా మాట్లాడిన మీనాక్షి నటరాజన్, జావేద్ భాయ్ కేవలం ఖమ్మం లేదా తెలంగాణకే పరిమితమైన నాయకుడు కాదని, దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన సంస్థాగత కార్యక్రమాల్లో కీలక పాత్ర పోషించిన వ్యక్తి అని అన్నారు. పార్టీ అభివృద్ధి కోసం వివిధ రాష్ట్రాల ప్రతినిధులతో కలిసి పనిచేసిన నాయకుడిగా ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉందని పేర్కొన్నారు. కాంగ్రెస్ కష్టకాలంలో కార్యకర్తలకు అండగా నిలుస్తూ పార్టీ బలోపేతానికి విశేష కృషి చేశారని కొనియాడారు.

జావేద్ భాయ్ ఆశయాలను ఆయన కుమార్తె షహెలా జావేద్ కొనసాగిస్తానని ముందుకు రావడం శుభపరిణామమని నాయకులు అభిప్రాయపడ్డారు. ఆమె రాజకీయ ప్రస్థానంలో కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని, జావేద్ కుటుంబానికి ఎల్లవేళలా తోడుగా నిలుస్తామని హామీ ఇచ్చారు. అనంతరం పలువురు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు జావేద్ భాయ్ సేవలను స్మరించుకుంటూ భావోద్వేగ నివాళు లర్పించారు.

# గ్రీన్‌ఫీల్డ్ హైవే పై సర్వీస్ రోడ్ ఏర్పాటు చేయండి.



- ఎస్సీ, ఎస్టీలకు స్వయం ఉపాధి రుణాలు, ఉచిత బోరుబావులు మంజూరు చేయాలి
- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి బీజేపీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు వినతి


సి కె న్యూస్ ఖమ్మం:ఖమ్మం జిల్లాలో గ్రీన్ ఫీల్డ్ హైవే, రైతాంగం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలతో పాటు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కేంద్ర ప్రభుత్వం చొరవ చూపాలని భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు కోరారు. ఈ మేరకు ఆదివారం ఆయన కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డిని హైదరాబాద్ క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి ఒక సమగ్ర వినతిపత్రం సమర్పించారు. ఖమ్మం – దేవరపల్లి గ్రీన్‌ఫీల్డ్ హైవే నిర్మాణంతో ఇబ్బందులు పడుతున్న జిల్లా ప్రజలకు సర్వీసు రోడ్లు నిర్మించడంతో పాటు, దళిత, గిరిజన నిరుద్యోగులకు ఉపాధి రుణాలు, పేద రైతులకు వ్యవసాయ బోరుబావులు మంజూరు చేయాలని ఆయన ఈ సందర్భంగా కేంద్ర మంత్రికి విజ్ఞప్తి చేశారు.

ఖమ్మం నుంచి దేవరపల్లి వరకు నూతనంగా నిర్మిస్తున్న గ్రీన్‌ఫీల్డ్ హైవే పై సర్వీస్ రోడ్డు లేకపోవడం వల్ల జిల్లా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని నెల్లూరి కోటేశ్వరరావు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. నాగ్పూర్ – అమరావతి క్రాస్ నుంచి వైరా ఎగ్జిట్ వరకు ఉన్న 19.600 కిలోమీటర్ల నుంచి 33.200 కిలోమీటర్ల మార్గంలో రైతుల భూముల మధ్యలోంచి రోడ్డు నిర్మాణం జరిగిందని వివరించారు. దీనివల్ల పొలాలు రెండు భాగాలుగా విడిపోయి, వ్యవసాయ పనుల నిమిత్తం ట్రాక్టర్లు, హార్వెస్టర్లు వెళ్లేందుకు, పండిన ధాన్యాన్ని ఇళ్లకు చేర్చేందుకు దారి లేకుండా పోయిందని , అదేవిధంగా జిల్లా ప్రజలు కూడా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ భూములన్నీ నాగార్జున సాగర్ ప్రాజెక్టు కమాండ్ ఏరియా కింద ఉన్నాయని, రోడ్డు నిర్మాణంతో వాగులు, కాలువలు దాటి పశువులను మేతకు తీసుకెళ్లడం ప్రజలకు, రైతులకు కత్తిమీద సాములా మారిందని పేర్కొన్నారు. ఈ సమస్యకు తక్షణ పరిష్కారంగా హైవేకు ఇరువైపులా సర్వీసు రోడ్లు నిర్మించి జిల్లా ప్రజలను ఆదుకోవాలని ఆయన కోరారు.

నిరుపేద దళిత, గిరిజన కుటుంబాల జీవన ప్రమాణాలు మెరుగుపరచడం కోసం కేంద్ర బడ్జెట్ నుంచి ప్రత్యేక రుణాలు మంజూరు చేయాలని ఈ సందర్భంగా కోటేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. దినసరి కూలీలుగా ఉంటూ ఆర్థికంగా వెనుకబడిన యువత స్వయం ఉపాధి పొందేలా కేంద్ర ప్రభుత్వ పథకాలను వారికి వర్తింపజేయాలని కోరారు. ముఖ్యంగా ఖమ్మం జిల్లా సింగరేణి మండలం మాధారం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లెందు మండలం ఒడ్డుగూడెం, మహబూబాబాద్ జిల్లా గార్ల మండలం బాలాజీ తండా గ్రామాలకు చెందిన ఎస్సీ, ఎస్టీ నిరుద్యోగ అభ్యర్థులకు ఒక్కొక్కరికి రెండు లక్షల రూపాయల చొప్పున స్వయం ఉపాధి రుణాలు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తులను మంత్రికి అందజేశారు.

అలాగే, సింగరేణి మండలం మాధారం గ్రామానికి చెందిన పేద ఎస్సీ, ఎస్టీ రైతుల వ్యవసాయ భూములకు సాగునీటి సదుపాయం కల్పించాలని మంత్రిని కోరారు. సరైన నీటి వసతి లేక, సొంతంగా బోరుబావులు తవ్వించుకునే స్థోమత లేక ఎంతోమంది పేద రైతుల భూములు బీడువారుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక సాగునీటి పథకాలైన పీఎం-కుసుమ్ , పీఎంకేఎస్‌వై ద్వారా ఈ గ్రామంలోని అర్హులైన రైతులకు ఉచితంగా బోరుబావులు, పంపుసెట్లు మంజూరు చేయాలని విన్నవించారు. తాను స్వయంగా క్షేత్రస్థాయిలో రైతుల దరఖాస్తులను పరిశీలించానని, కేంద్రం ఆదుకుంటే ఆయా కుటుంబాల సామాజిక, ఆర్థిక స్థితిగతులు అనూహ్యంగా మెరుగుపడతాయని నెల్లూరి కోటేశ్వరరావు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి వివరించారు. దీనిపై మంత్రి సానుకూలంగా స్పందించినట్లు తెలుస్తోంది.

# డిప్రెషన్ అంటే కేవలం మానసిక ఆరోగ్య సమస్యనే కాదు, మెదడు పనితీరుపైనా ప్రభావం చూపిస్తుంది..



డిప్రెషన్ అనేది కేవలం మానసిక ఆరోగ్య సమస్య మాత్రమే కాదు, అది మెదడు పనితీరుపై కూడా గణనీయమైన ప్రభావం చూపుతుందని తాజా అధ్యయనం వెల్లడించింది. ముఖ్యంగా డిప్రెషన్ ఎంతకాలం కొనసాగుతుందనే అంశం మెదడులో సంభవించే మార్పుల తీవ్రతను ప్రభావితం చేస్తుందని పరిశోధకులు గుర్తించారు. ఈ అధ్యయనం ఫలితాలు భవిష్యత్తులో వ్యక్తిగత అవసరాలకు అనుగుణమైన చికిత్సా విధానాల అభివృద్ధికి దోహదపడే అవకాశం ఉందని భావిస్తున్నారు. ఈ పరిశోధనలో మేజర్ డిప్రెషన్‌తో బాధపడుతున్న 46 మంది రోగుల మెదడు స్కాన్‌లను విశ్లేషించారు. పరిశోధన ఫలితాలు డిప్రెషన్ ఎపిసోడ్‌ల వ్యవధి, మెదడులోని వివిధ నాడీ నెట్‌వర్క్‌ల మధ్య అనుసంధానంలో ఉన్న మార్పుల మధ్య సంబంధం ఉందని సూచించాయి. ముఖ్యంగా రెండేళ్లకు పైగా డిప్రెషన్‌తో బాధపడుతున్న వారిలో, ఇటీవల డిప్రెషన్ ప్రారంభమైన వారితో పోలిస్తే భిన్నమైన మెదడు కనెక్టివిటీ నమూనాలు కనిపించాయి.

**సమన్వయం దెబ్బ తినే అవకాశం..**

మెదడులోని సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ నెట్‌వర్క్ (జజుచీ) నిర్ణయాలు తీసుకోవడం, లక్ష్యాలపై దృష్టి కేంద్రీకరించడం వంటి పనులకు బాధ్యత వహిస్తుంది. మరోవైపు డిఫాల్ట్ మోడ్ నెట్‌వర్క్ (ణవీచీ) అనేది ఆత్మపరిశీలన, వ్యక్తిగత ఆలోచనలు, జ్ఞాపకాలతో సంబంధం కలిగి ఉంటుంది. సాధారణ పరిస్థితుల్లో ఈ రెండు నెట్‌వర్క్‌లు సమతుల్యంగా పనిచేస్తాయి. అయితే డిప్రెషన్ ఉన్నవారిలో ఈ సమన్వయం దెబ్బతినే అవకాశం ఉందని అధ్యయనం వెల్లడించింది. ఈ అసమతుల్యత కారణంగా వ్యక్తులు ప్రతికూల ఆలోచనల్లో చిక్కుకుపోవడం, పదేపదే అదే విషయాలను ఆలోచించడం, అవసరమైన సమయంలో పరిసరాలపై దృష్టి సారించడంలో ఇబ్బంది పడడం వంటి లక్షణాలు కనిపిస్తాయని పరిశోధకులు తెలిపారు. డిప్రెషన్ తీవ్రత పెరిగే కొద్దీ ఈ ప్రభావాలు మరింత స్పష్టంగా కనిపిస్తాయని పేర్కొన్నారు.

**డిప్రెషన్‌తో నెగెటివ్ ప్రభావం..**

అధ్యయనంలో మరో ఆసక్తికర అంశం వెలుగులోకి వచ్చింది. ఇటీవల డిప్రెషన్ ప్రారంభమైన రోగుల్లో లక్షణాలు తీవ్రమవుతున్న కొద్దీ జజుచీ, ణవీచీ మధ్య అనుసంధానం తగ్గుతున్నట్లు గుర్తించారు. అయితే చాలా కాలంగా డిప్రెషన్‌తో బాధపడుతున్న వారిలో పరిస్థితి భిన్నంగా కనిపించింది. వారిలో డిప్రెషన్ తీవ్రత పెరిగే కొద్దీ ఈ రెండు నెట్‌వర్క్‌ల మధ్య అనుసంధానం మరింత బలపడుతున్నట్లు పరిశోధకులు గుర్తించారు. ఈ ఫలితాలు డిప్రెషన్ కారణంగా మెదడులో జరిగే మార్పులు కాలక్రమేణా అభివృద్ధి చెందుతాయని సూచిస్తున్నాయి. ప్రారంభ దశలో కొన్ని నెట్‌వర్క్‌ల మధ్య అనుసంధానం తగ్గిపోతుంది. అయితే వ్యాధి ఎక్కువకాలం కొనసాగినప్పుడు లేదా పదేపదే తిరిగి వచ్చినప్పుడు మెదడు పనితీరులో మరిన్ని మార్పులు చోటుచేసుకునే అవకాశం ఉందని అధ్యయనం పేర్కొంది. డిప్రెషన్‌ను ప్రారంభ దశలోనే గుర్తించి చికిత్స అందించడం ఎంత ముఖ్యమో ఈ పరిశోధన మరోసారి స్పష్టం చేసింది. మెదడులోని మార్పులను అర్థం చేసుకోవడం ద్వారా భవిష్యత్తులో ప్రతి వ్యక్తి పరిస్థితికి అనుగుణంగా మరింత సమర్థవంతమైన చికిత్సా విధానాలను అభివృద్ధి చేసే అవకాశాలు ఉన్నాయని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

# వేసవి కాలంలో రోజంతా బయట పనిచేసేవారు పాటించాల్సిన జాగ్రత్తలు ఇవే..

వేసవి కాలం బయట పని చేసే కార్మికులకు ఒక పెద్ద సవాల్ లాంటిదని చెప్పవచ్చు. నిర్మాణ కార్మికులు, రోడ్డు పని చేసేవారు, వ్యవసాయ కూలీలు, వీధి వ్యాపారులు, రోజువారీ కూలీలు వంటి వారు మండే ఎండలో గంటల తరబడి పనిచేయాల్సి వస్తుంది. అలాంటి పరిస్థితుల్లో ఆహారం కేవలం ఆకలి తీర్చడానికే కాదు, శరీరానికి శక్తిని అందించడానికి, నీటి లోపాన్ని తగ్గించడానికి, అలసటను ఎదుర్కోవడానికి కూడా కీలక పాత్ర పోషిస్తుంది. ఎండలో పని చేసే కార్మికులు వేసవికాలంలో ఈ ఆహారాలను తీసుకోవడం వల్ల డీహైడ్రేషన్ బారిన పడకుండా కాపాడుకోవచ్చు. ఇవి తక్కువ ఖర్చుతో లభించడమే కాకుండా, శరీరానికి చల్లదనాన్ని అందించి తీవ్రమైన వేడిని తట్టుకునే శక్తిని ఇస్తాయి. వేసవిలో కార్మికులు భోజనంలో పెరుగు తప్పనిసరిగా తీసుకోవాలి. ఇది శరీరానికి చల్లదనాన్ని అందించడమే కాకుండా జీర్ణక్రియకు కూడా మేలు చేస్తుంది. అధిక ఉష్ణోగ్రతల వల్ల ఆకలి తగ్గినప్పుడు కూడా పెరుగును సులభంగా తినగలుగుతారు. చాలామంది పెరుగును అన్నంతో కలిపి లేదా రోటీతోపాటు తీసుకుంటారు. ఇది శరీరానికి ఉపశమనం కలిగించడంతోపాటు తేలికైన పోషణను అందిస్తుంది.

**పెరుగు, మజ్జిగ, కూరగాయలు..**

పెరుగుతోపాటు మజ్జిగను కూడా కార్మికులు వేసవి ఆహారంలో ముఖ్యమైన భాగంగా చేసుకోవాలి. రోజంతా చెమటలు పట్టే పనులు చేసే వారికి మజ్జిగ దాహాన్ని తగ్గించి శరీరాన్ని తాజాగా ఉంచుతుంది. జీలకర్ర పొడి, ఉప్పు లేదా పుదీనాతో తయారు చేసే మజ్జిగ మరింత రుచికరంగా ఉండటంతోపాటు జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. తక్కువ సమయంలో తాగగలిగే ఈ పానీయం ఎండలో పనిచేసే వారికి తక్షణ ఉపశమనం కలిగిస్తుంది. అధిక మసాలాలు, నూనెతో చేసిన ఆహారం వేసవిలో భారంగా అనిపిస్తుంది. కనుక పెరుగన్నం, పప్పన్నం లేదా తేలికపాటి ఖిచిడీ వంటి ఆహారాలను ఎంచుకోవాలి. ఇవి కడుపుని నింపడంతోపాటు శరీరానికి అవసరమైన శక్తిని అందిస్తాయి. ముఖ్యంగా అన్నం త్వరగా జీర్ణమై శరీరానికి తక్షణ శక్తిని అందించడంలో సహాయపడుతుంది. ఉల్లిపాయ, దోసకాయ, నిమ్మకాయ, టమాటా వంటి ముడి కూరగాయలు కూడా వేసవిలో కార్మికుల భోజనంలో తరచూ కనిపిస్తాయి. వీటిని తీసుకోవడం వల్ల శరీరానికి చల్లదనం లభిస్తుంది. ముఖ్యంగా దోసకాయలో నీటి శాతం ఎక్కువగా ఉండటంతో దాహాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది. ఉల్లిపాయ, పచ్చిమిర్చి, ఉప్పుతో కలిసి తింటే భోజనానికి రుచి పెరగడంతోపాటు వేడి ప్రభావాన్ని కూడా కొంత మేర తగ్గిస్తుంది.




**కొబ్బరినీళ్లు, పండ్లు..**

అవకాశం ఉన్నప్పుడు కొబ్బరి నీరు, సీజనల్ పండ్లు కూడా కార్మికులు ఆహారంలో భాగంగా తీసుకోవాలి. కొబ్బరి నీరు శరీరాన్ని త్వరగా హైడ్రేట్ చేయడంలో సహాయపడుతాయి. పుచ్చకాయ, తర్బూజా వంటి పండ్లు అధిక నీటి శాతంతో ఉండటంతో వేసవిలో శరీరానికి చల్లదనం అందిస్తాయి. మామిడి పండ్లు కూడా శక్తినిస్తాయి కానీ ఎక్కువగా తీసుకుంటే భారంగా అనిపించే అవకాశం ఉంటుంది కనుక మితంగా తీసుకోవాలని నిపుణులు చెబుతున్నారు. చాలా మంది కార్మికులు ఉదయం ఇంటి నుంచి తీసుకెళ్లే రోటీలు, కూరలపై ఆధారపడతారు. కనుక సొరకాయ, బీరకాయ, గుమ్మడికాయ, ఆలుగడ్డ వంటి సీజనల్ కూరగాయలతో చేసిన సాధారణ కూరలను ఎక్కువగా తీసుకోవాలి. ఇవి ఎక్కువసేపు నిల్వ ఉండటమే కాకుండా జీర్ణక్రియకు కూడా అనుకూలంగా ఉంటాయి. తక్కువ నూనె, కొద్దిపాటి ఉప్పుతో తయారుచేసే ఈ భోజనం శరీరానికి అవసరమైన శక్తిని అందిస్తుంది.

**సత్తు పానీయం..**

ఉత్తర భారతదేశంలోని అనేక ప్రాంతాల్లో సత్తు వేసవిలో అత్యంత ప్రజాదరణ పొందిన ఆహారాల్లో ఒకటి. నీటిలో సత్తు, నిమ్మరసం, ఉప్పు కలిపి తాగడం వల్ల శరీరానికి తక్షణ శక్తి లభిస్తుంది. ఇది ఒకేసారి దాహాన్ని తీర్చడమే కాకుండా పొట్టని కూడా నింపుతుంది. అలాగే అటుకులు వంటి తేలికపాటి ధాన్యాలతో తయారుచేసిన ఆహారాలు కూడా సులభంగా జీర్ణమై శరీరానికి అవసరమైన శక్తిని అందిస్తాయి.వేసవిలో కార్మికులు ఈ సంప్రదాయ ఆహారాలు తీసుకోవడం ద్వారా కేవలం ఆకలి తీరడమే కాదు, మండే ఎండను ఎదుర్కొనే శక్తిని అందించే సహజ రక్షణ కవచాలుగా కూడా పనిచేస్తాయి. తక్కువ ఖర్చుతో, సులభంగా లభించే ఈ ఆహారాలు ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో కీలక పాత్ర పోషిస్తాయని నిపుణులు చెబుతున్నారు

# రాత్రి భోజనం చేశాక కాసేపు నడిస్తే ఎన్నో లాభాలు.. రోజూ చేయాలంటున్న వైద్యులు..



భోజనం చేసిన వెంటనే కొద్దిసేపు నడవడం ఇప్పుడు సోషల్ మీడియాలో ఫార్ట్ వాక్స్ పేరుతో వైరల్ అవుతోంది. అయితే ఇది కొత్త అలవాటు కాదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. భోజనం తర్వాత స్వల్పంగా నడవడం జీర్ణక్రియకు చాలా కాలంగా సూచిస్తున్న సరళమైన అలవాట్లలో ఒకటని వివరిస్తున్నారు. ఈ చిన్న నడక కేవలం ఆహారం జీర్ణం కావడానికే కాదు, కడుపులో గ్యాస్, ఉబ్బరం తగ్గించడంలో, మలబద్ధకం తగ్గించడంలో, అలాగే రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో కూడా సహాయపడుతుందని నిపుణులు పేర్కొంటున్నారు. జీర్ణాశయ ఆరోగ్య నిపుణుల ప్రకారం భోజనం చేసిన తర్వాత 5 నుంచి 15 నిమిషాల పాటు నెమ్మదిగా నడవడం వల్ల జీర్ణవ్యవస్థ చురుకుగా పనిచేస్తుంది. ఇంటి చుట్టూ, ఆఫీస్‌లో, ట్రెడ్‌మిల్‌పై లేదా బయట వీధిలో నెమ్మదిగా నడిచినా సరిపోతుందని చెబుతున్నారు. ముఖ్యంగా ఈ సమయంలో కఠినమైన వ్యాయామం చేయకుండా సాదాసీదా నడక మాత్రమే చేయాలని సూచిస్తున్నారు.

**గ్యాస్ బయటకు వెళ్తుంది..**

భోజనం తర్వాత నడక వల్ల ఆహారం పేగుల్లో సులభంగా కదలడంలో సహాయం జరుగుతుంది. దీని వల్ల కడుపులో చిక్కుకుపోయిన గ్యాస్ బయటకు వెళ్లేందుకు అవకాశం ఉండి ఉబ్బరం తగ్గుతుంది. అలాగే పేగుల కదలికలు మెరుగుపడి మల విసర్జన సులభమవుతుంది. యాసిడ్ రిఫ్లక్స్ సమస్యతో బాధపడేవారికి కూడా ఈ అలవాటు కొంత ఉపశమనం ఇస్తుంది. భోజనం చేసిన వెంటనే పడుకోవడం లేదా కూర్చోవడం కంటే కొద్దిసేపు నడవడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడి అసౌకర్యం తగ్గుతుంది. ఈ అలవాటులో ప్రత్యేకమైన పరికరాలు, ఖరీదైన ఫిట్‌నెస్ సామగ్రి అవసరం లేదు. ఎవరైనా సులభంగా రోజువారీ జీవితంలో భాగం చేసుకోవచ్చు. ముఖ్యంగా ఎక్కువసేపు కూర్చునే ఉద్యోగాలు చేసే వారికి భోజనం తర్వాత చిన్న నడక శరీరానికి చలనం కలిగించి ఆరోగ్యానికి మేలు చేస్తుంది.

**ఎలా నడవాలి..**

ఫార్ట్ వాక్స్ చేయాలంటే ముందుగా భోజనం పూర్తి చేసిన తర్వాత కొద్దిసేపు ఆగాలి. ఆ తర్వాత నెమ్మదిగా, ఒత్తిడి లేకుండా నడవాలి. వేగంగా పరుగులు తీయడం లేదా గట్టిగా వ్యాయామం చేయడం మంచిది కాదు. రోజూ రాత్రి భోజనం తర్వాత ఇలా కొద్దిసేపు నడిస్తే జీర్ణవ్యవస్థ ఆరోగ్యానికి మేలు జరుగుతుంది. సాధారణంగా కనిపించే ఈ అలవాటు దీర్ఘకాలంలో మంచి ఆరోగ్యానికి దోహదపడుతుంది. ముఖ్యంగా జీర్ణక్రియ సమస్యలు, గ్యాస్, మలబద్ధకం వంటి ఇబ్బందులు తరచూ ఎదురయ్యే వారు ఈ అలవాటును ప్రయత్నించవచ్చు.



# 'రాకా' నుంచి గ్లింప్స్ రాబోతుందా?

## అల్లు అర్జున్ మూడు షేడ్స్‌లో కనిపించబోతున్నాడా..!

'పుష్ప' ఫ్రాంచైజీతో దేశవ్యాప్తంగా సంచలన క్రేజ్ సంపాదించిన ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ తన తదుపరి చిత్రాన్ని స్టార్ డైరెక్టర్ అట్లీతో చేస్తున్న సంగతి తెలిసిందే. తాత్కాలికంగా 'రాకా' పేరుతో ప్రచారంలో ఉన్న ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్ట్‌పై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. బాలీవుడ్ స్టార్ హీరోయిన్ దీపికా పదుకోణ్ కథానాయికగా నటిస్తున్న ఈ సినిమా భారతీయ సినీ పరిశ్రమలోనే అత్యంత భారీ స్థాయిలో తెరకెక్కుతున్న చిత్రాల్లో ఒకటిగా చెప్పబడుతోంది. సినిమాకు సంబంధించిన అధికారిక వివరాలు ఒక్కొక్కటిగా బయటకు వస్తున్నప్పటికీ, ప్రాజెక్ట్‌పై రోజుకో కొత్త వార్త సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. తాజాగా వినిపిస్తున్న సమాచారం ప్రకారం, 'రాకా' సినిమా నుంచి ఫస్ట్ గ్లింప్స్‌ను ఈ ఏడాది ఆగస్టులో విడుదల చేసే దిశగా చిత్ర బృందం ప్రణాళికలు సిద్ధం చేస్తోందట. సినిమా ప్రపంచాన్ని, కథ నేపథ్యాన్ని, విజువల్ స్కేల్‌ను పరిచయం చేసే విధంగా ఈ గ్లింప్స్‌ను రూపొందిస్తున్నట్లు ఇండస్ట్రీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. అట్లీ తన సినిమాల్లో భారీ విజువల్స్, మాస్ ఎలిమెంట్స్, ఎమోషనల్ కథనాలకు పేరుగాంచిన దర్శకుడు. ఈసారి అల్లు అర్జున్‌తో కలిసి అంతర్జాతీయ స్థాయి విజువల్ అనుభూతిని అందించేలా 'రాకా'ను రూపొందిస్తున్నట్లు సమాచారం. అందుకే గ్లింప్స్‌పై కూడా ప్రత్యేక శ్రద్ధ పెట్టినట్లు తెలుస్తోంది. మరోవైపు ఈ సినిమాలో అల్లు అర్జున్ పాత్రకు సంబంధించిన ఆసక్తికర వార్త కూడా వైరల్ అవుతోంది. అందుతున్న సమాచారం ప్రకారం బన్నీ ఈ చిత్రంలో మూడు విభిన్న షేడ్స్‌లో కనిపించనున్నారట. కథలో కీలకమైన మూడు దశలను ప్రతిబింబించేలా ఆయన పాత్ర డిజైన్ చేసినట్లు టాక్ వినిపిస్తోంది. అయితే దీనిపై చిత్ర బృందం నుంచి ఇంకా ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. ఇప్పటికే షూటింగ్ పనులు వేగంగా కొనసాగుతున్నాయని, అట్లీ ముందుగా సిద్ధం చేసుకున్న ప్రణాళిక ప్రకారమే చిత్రీకరణ జరుగుతోందని సినీ వర్గాలు చెబుతున్నాయి. భారీ బడ్జెట్‌తో రూపొందుతున్న ఈ చిత్రానికి ప్రముఖ నిర్మాణ సంస్థ సన్ పిక్చర్స్ నిర్మాణ బాధ్యతలు చేపట్టింది. ఇక సంగీత బాధ్యతలను యువ సంగీత దర్శకుడు సాయి అభ్యంకార్ నిర్వహిస్తున్నారు. ఇప్పటికే ఆయన కంపోజ్ చేస్తున్న ట్యూన్స్‌పై చిత్ర యూనిట్ చాలా నమ్మకంగా ఉందని తెలుస్తోంది. సినిమా కథ, విజువల్స్‌తో పాటు సంగీతం కూడా ప్రధాన ఆకర్షణగా నిలుస్తుందని భావిస్తున్నారు. ప్రస్తుతం గ్లింప్స్ విడుదలపై వస్తున్న వార్తలపై అధికారికంగా క్లారిటీ లేదు. గ్లింప్స్ విడుదలైతే 'రాకా' ప్రపంచం ఎలా ఉండబోతోందో, అట్లీ-బన్నీ కాంబినేషన్ ప్రేక్షకులకు ఎలాంటి సరికొత్త అనుభూతిని అందించబోతోందో తొలి క్లారిటీ వచ్చే అవకాశం ఉందని సినీ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# వెండితెరపై ఎంట్రీ ఇస్తున్న 'రాను బొంబాయికి రాను' భామ!



'రాను బొంబాయికి రాను' ఫోక్ సాంగ్ ఎంత సూపర్ హిట్ అయిందో అందరికి తెలిసిందే. లిరిక్స్ కంటే ఎక్కువగా రామ్ రాథోడ్, లిఖిత వేసిన స్టెప్పులు బాగా వైరల్ అయ్యాయి. అంతేకాదు ఈ ఒక్క పాటతో లిఖిత..తెలుగు ఆడియన్స్‌కి బాగా దగ్గరైంది. ఈ పాట తర్వాత వరుస అవకాశాలతో దూసుకెళ్తుంది. అయితే ఇన్నాళ్లు ప్రైవేట్ ఆల్బమ్స్‌తో అలరించిన లిఖిత..ఇక ఇప్పుడు హీరోయిన్‌గా ఎంట్రీ ఇవ్వబోతుంది. నటుడు, దర్శకుడు కృష్ణ మాయ ఆమెను టాలీవుడ్‌కి పరిచయం చేయబోతున్నాడు. సామ్రాట్, డీమోన్ పవన్ హీరోలుగా నటిస్తున్న ఈ చిత్రానికి 'సాం3' అనే టైటిల్‌ని ఖరారు చేశారు. ఈ రోజు పూజా కార్యక్రమాలతో 'సాం3' సినిమా ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో ప్రముఖ నిర్మాత అశోక్ కుమార్ అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా హీరోయిన్ లిఖిత మాట్లాడుతూ – డైరెక్టర్ గారు ఈ స్క్రిప్ట్ చెబుతున్నప్పుడే మూవీ ఎలా ఉంటుంది అనేది క్లియర్ గా తెలిసింది. నేను ఫోక్ సాంగ్స్ నుంచి చిన్న గ్యాప్ తీసుకున్నాను. హీరోయిన్ గా మంచి రోల్స్ చేయాలనే ఫోక్ సాంగ్స్ కు గ్యాప్ ఇచ్చాను. అయినా మంచి ఆల్బమ్ వస్తే తప్పకుండా చేస్తాను. నేను ఒక బెస్ట్ స్క్రిప్ట్ కోసం ఎదురుచూస్తున్న టైమ్ లో ఈ మూవీ ఆఫర్ వచ్చింది. సామ్రాట్, పవన్ లాంటి కోస్టార్స్ దొరకడం హ్యాపీగా ఉంది. ఎలాంటి స్క్రిప్ట్ పేపర్ లేకుండా మేమంతా కథను ఓన్ చేసుకుని నటించాం. అదంతా మా డైరెక్టర్ వల్లే సాధ్యమైంది' అన్నారు. దర్శకుడు కృష్ణమాయ మాట్లాడుతూ... లిఖి, డీమోన్ పవన్ కొత్త వాళ్లు ఎలా నటిస్తారో అనుకున్నాను గానీ పర్ ఫార్మెన్స్ ఇరగదీశారు. మా టెక్నీషియన్స్ అందరూ అద్భుతమైన ఔట్ పుట్ ఇచ్చారు. 'సాం3' సినిమా ఖచ్చితంగా విజయం సాధిస్తుందని నమ్మకంతో ఉన్నాం' అన్నారు. హీరో డీమోన్ పవన్ మాట్లాడుతూ – బిగ్ బాస్ తర్వాత నేను ఎలాంటి మూవీ చేయాలని ఆలోచిస్తున్న టైమ్ లో డైరెక్టర్ కృష్ణ మాయ ఈ స్క్రిప్ట్ చెప్పారు. చాలా మంచి స్క్రిప్ట్ ఇది. ఆయన స్క్రిప్ట్ చెబుతుంటే ఇంకా వినాలని అనిపించింది. అంత ఎక్స్ ప్రెసివ్ గా స్టోరీ చెప్పారు. ఇలాంటి దర్శకుడితో వర్క్ చేస్తే నటుడిగా నాకు మంచి పేరొస్తుందని నమ్మాను. మేమంతా ఈ సినిమా కోసం ఎలాంటి డైలాగ్స్ లేకుండా ఆన్ సెట్ ఇంప్రూవైజ్ చేసుకుంటూ నాచురల్ గా నటించాం. తక్కువ టైమ్ లో మేమంతా క్వాలిటీగా సినిమా చేశాం. అన్నారు.



# శింబు టాలీవుడ్ ఎంట్రీకి రంగం సిద్ధమా?.. తెలుగు డెబ్యూపై మళ్లీ జోరందుకున్న చర్చ

కోలీవుడ్ స్టార్ హీరో శింబుకు తెలుగు ప్రేక్షకుల్లో ప్రత్యేకమైన అభిమాన వర్గం ఉంది. ఆయన నటించిన అనేక తమిళ చిత్రాలు తెలుగులో డబ్బింగ్ అయి మంచి విజయాలు సాధించడంతో టాలీవుడ్‌లో కూడా మంచి గుర్తింపు సంపాదించుకున్నారు. అయితే ఇంతటి క్రేజ్ ఉన్నప్పటికీ శింబు ఇప్పటివరకు నేరుగా తెలుగు సినిమాలో నటించలేదు. దీంతో ఆయన టాలీవుడ్ ఎంట్రీ గురించి తరచూ వార్తలు వినిపిస్తూనే ఉన్నాయి. తాజాగా మరోసారి ఈ అంశం సినీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. కొన్ని నెలలుగా శింబు ఓ ప్రముఖ తెలుగు నిర్మాణ సంస్థతో సినిమా చేయబోతున్నారనే ప్రచారం సాగుతోంది. గతంలో ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌లో శింబు హీరోగా ఓ చిత్రం తెరకెక్కనున్నట్లు వార్తలు వచ్చాయి. మనసనమహా' షార్ట్ ఫిల్మ్‌తో గుర్తింపు పొందిన దర్శకుడు దీపక్ రెడ్డి చెప్పిన కథ నిర్మాతలను ఆకట్టుకుందని, శింబు కూడా ఆ కథకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని అప్పట్లో ప్రచారం జరిగింది. అయితే ఆ ప్రాజెక్ట్‌కు సంబంధించి ఆ తర్వాత ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. ఇప్పుడు తాజాగా మరో కొత్త కథతో శింబు ముందుకు వచ్చినట్లు సమాచారం. యువ దర్శకుడు కీర్తిశ్వరన్ చెప్పిన కథ ఆయనను బాగా ఆకట్టుకుందని సినీ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది. ఇటీవల విడుదలైన 'డ్యూడ్' చిత్రంతో దర్శకుడిగా గుర్తింపు తెచ్చుకున్న కీర్తిశ్వరన్, కొత్త తరహా కథాంశంతో శింబును మెప్పించినట్లు తెలుస్తోంది. మొదట ఈ ప్రాజెక్ట్‌ను ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్ నిర్మించే అవకాశాలు ఉన్నాయని వార్తలు వచ్చాయి. అయితే తాజా సమాచారం ప్రకారం సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ ఈ చిత్ర నిర్మాణ బాధ్యతలు చేపట్టే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని తెలుస్తోంది. ప్రస్తుతం ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన చర్చలు కొనసాగుతున్నాయని, త్వరలోనే అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉందని సమాచారం. ఇక శింబు కెరీర్ విషయానికి వస్తే, బాలనటుడిగా సినీ ప్రయాణం ప్రారంభించిన ఆయన 2002లో హీరోగా ఎంట్రీ ఇచ్చారు. ప్రేమకథలు, యాక్షన్ డ్రామాలు, మాస్ ఎంటర్‌టైనర్‌లతో తమిళ ప్రేక్షకులను అలరిస్తూ స్టార్ హీరోగా ఎదిగారు. ఒక దశలో తెలుగులో కూడా ఆయన సినిమాలకు మంచి మార్కెట్ ఏర్పడింది. అయితే వరుస పరాజయాలు, వ్యక్తిగత వివాదాల కారణంగా కొంతకాలం కెరీర్‌లో ఒడిదొడుకులు ఎదుర్కొన్నారు. అయినప్పటికీ తిరిగి వరుస విజయాలతో బలంగా కమ్‌బ్యాక్ ఇచ్చిన శింబు, ప్రస్తుతం తన కెరీర్‌ను కొత్త దిశగా తీసుకెళ్తున్నారు. ఈ నేపథ్యంలో తెలుగు మార్కెట్‌పై దృష్టి పెట్టడం ఆసక్తికరంగా మారింది. ఇప్పటికే పలువురు తమిళ హీరోలు నేరుగా తెలుగు సినిమాలు చేసి విజయాలు సాధిస్తున్న నేపథ్యంలో శింబు కూడా అదే బాటలో నడవాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది.



# ఏడేళ్ల ప్రేమకు పెళ్లి ముహూర్తం..

## ప్రియాంక జైన్‌తో వివాహంపై క్లారిటీ ఇచ్చిన శివకుమార్

తెలుగు బుల్లితెర ప్రేక్షకులకు ఎంతో పరిచయమైన జంటల్లో ప్రియాంక జైన్, శివకుమార్ ఒకరు. 'మౌనరాగం' సీరియల్ ద్వారా పరిచయమైన వీరిద్దరూ మొదట మంచి స్నేహితులుగా మారి, ఆ తర్వాత ఆ స్నేహం ప్రేమగా మారింది. గత కొన్నేళ్లుగా ప్రేమలో ఉన్న ఈ జంట ప్రస్తుతం లివ్-ఇన్ రిలేషన్‌షిప్‌లో కూడా కొనసాగుతోంది. వీరి ప్రేమ వ్యవహారం గురించి అభిమానులకు ఎప్పటి నుంచో తెలుసు. దీంతో సోషల్ మీడియాలోనూ, ఇంటర్వ్యూల్లోనూ వీరిద్దరికి తరచూ ఎదురయ్యే ప్రశ్న ఒక్కటే.. "పెళ్లి ఎప్పుడు?" అనే విషయం. తాజాగా ఈ ప్రశ్నకు శివకుమార్ స్పష్టమైన సమాధానం ఇచ్చారు. ఓ యూట్యూబ్ ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ, తమ ప్రేమ ప్రయాణం గురించి ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. మాది ఏడేళ్ల ప్రేమ. మొదట ప్రియాంకే నాకు ప్రపోజ్ చేసింది. ఆమె ప్రపోజ్ చేసిన రెండు రోజుల తర్వాత నేను ఓకే చెప్పాను. అప్పటి నుంచి మా బంధం మరింత బలపడింది అని తెలిపారు. లివ్-ఇన్ రిలేషన్‌షిప్‌పై కూడా ఆయన స్పందించారు. మేము కలిసి ఉండటానికి ముందే మా కుటుంబ సభ్యుల అనుమతి తీసుకున్నాం. రెండు కుటుంబాలు కూడా మా నిర్ణయాన్ని గౌరవించాయి. వారి అంగీకారంతోనే మేము లివ్-ఇన్‌లో ఉన్నాం అని చెప్పారు. పెళ్లి విషయానికి వస్తే, ప్రస్తుతం ఇద్దరూ కలిసి ఒక ఇంటిని నిర్మిస్తున్నట్లు వెల్లడించారు. మా కలల ఇల్లు నిర్మాణంలో ఉంది. అది పూర్తయిన వెంటనే ఈ ఏడాదిలోనే పెళ్లి చేసుకుంటాం. పెళ్లి కోసం ఇప్పటికే కొన్ని ప్రత్యేక ప్రణాళికలు కూడా సిద్ధం చేసుకున్నాం అని అన్నారు. తమ వివాహాన్ని ఉత్తరాఖండ్‌లోని ఓ పవిత్ర ఆలయంలో నిర్వహించాలని భావిస్తున్నట్లు శివకుమార్ తెలిపారు. యోగి నారాయణ్ ఆలయంలో పెళ్లి చేసుకోవాలని అనుకుంటున్నాం. పురాణాల ప్రకారం శివపార్వతుల వివాహం కూడా అక్కడే జరిగినట్లు చెబుతారు. అందుకే ఆ ప్రదేశం మాకు ఎంతో ప్రత్యేకంగా అనిపిస్తోంది అని వివరించారు. ఆలయంలో సాంప్రదాయబద్ధంగా వివాహం జరిగిన అనంతరం హైదరాబాద్‌లో కుటుంబ సభ్యులు, స్నేహితులు, అభిమానుల కోసం గ్రాండ్ రిసెప్షన్ ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. అలాగే భవిష్యత్తులో నిర్మిస్తున్న ఇంట్లో రెండు కుటుంబాలు కలిసి ఉండేలా ప్రణాళికలు వేసుకున్నామని వెల్లడించారు. నేను నా కుటుంబంతో, ప్రియాంక తన కుటుంబంతో కాకుండా అందరం కలిసి ఒకే ఇంట్లో ఉండాలని కోరుకుంటున్నాం. కుటుంబ బంధాలకు మేము ఎంతో విలువ ఇస్తాం అని శివకుమార్ తెలిపారు.